# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ ప్రజా శ్రేయస్సే మా లక్ష్యం



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 268, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -26 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్‌కు అరుదైన గౌరవం..
## ఆ బొమ్మలతో రిపబ్లి డే శకటం..




వివరాలు 2లో..

న్యూఢిల్లీ : ఢిల్లీ కర్తవ్య పథ్ లో 76వ గణతంత్ర దినోత్సవ పరేడ్ ఈసారి ఏపీకి ప్రత్యేకత. దాంతోపాటు అనకాపల్లి జిల్లాలోని ఏటికొప్పాక లక్క బొమ్మల కళాకారులకు అరుదైన గుర్తింపు. ఎందుకంటే 16 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు.. 10 కేంద్ర ప్రభుత్వ శాఖలో పాల్గొనే గణతంత్ర దినోత్సవ పరేడ్ లో ఏపీ తరపున ఏటికొప్పాక లక్క బొమ్మల శకటం పాల్గొంటుంది. ఇందులో వివిధ రాష్ట్రాల్లో తమ శకటాలను వేరువేరు రూపాల్లో ప్రదర్శి స్తారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుతం ఆ రాష్ట్రంలో మిగతా..2లో

## దావోస్ పర్యటనకు ఆద్యుడిని నేనే..
## 1997 నుంచి వెళుతున్నా: చంద్రబాబు

- ఇటీవలి దావోస్ పర్యటన వివరాలను మీడియాతో పంచుకున్న ఏపీ సీఎం
- సీఎంగా ఉన్న ప్రతి టర్మ్ లో దావోస్ పర్యటనకు వెళ్లానని చెప్పిన చంద్రబాబు
- రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకొచ్చేందుకు ఈ పర్యటన ఎంతగానో ఉపయోగమని వివరణ
- ఒకప్పుడు ఐటీని గొప్పగా చెప్పుకునేవారు.. ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నారని వ్యాఖ్య


2లో

అమరావతి : విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రస్తుతం రాష్ట్రాల ముఖ్యమంత్రులు దావోస్ లో పర్యటిస్తున్నారు.. కానీ దీనికి ఆద్యుడిని తానేనని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. దేశం మొత్తంమీద దావోస్ లో పర్యటించాలనే ఆలోచన తనకే వచ్చిందని, భారత్ నుంచి దావోస్ లో పర్యటించిన తొలి సీఎం తానేనని చంద్రబాబు పేర్కొన్నారు. ఈమేరకు శనివారం మధ్యాహ్నం ఆయన మీడియాతో మాట్లాడారు. తన దావోస్ పర్యటన వివరాలను మీడియాతో పంచుకున్నారు.

## హైదరాబాద్ కిడ్నీ రాకెట్ లోతు
## రష్యాను తాకుతోందా?




వివరాలు 2లో..

హైదరాబాద్ : హైదరాబాద్ లోని అలకనంద ఆసుపత్రిలో కిడ్నీ రాకెట్ వ్యవహారాన్నితవ్వే కొద్దీ షాకింగ్ అంశాలు వెలుగు చూస్తున్నాయి. తొమ్మిది పడకలున్న ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి సర్జరీ చేసేంత ఆపరేషన్ థియేటర్ లేని వేళ.. ఈ సర్జరీలకు వేదికగా మారిన ఆసుపత్రులు ఎక్కడ? అవేంటి? అన్నది ప్రశ్నగా మారింది. కిడ్నీ సర్జరీలకు సెటప్ భారీగా ఉంటుందని.. అందుకు తగ్గ ఏర్పాట్లు ఏపీ అలకనంద ఆసుపత్రిలో లేవని చెబుతున్నారు. దీంతో సర్జరీ ఒక చోట.. వారు కోలుకునేంతవరకు అలకనంద ఆసుపత్రిలో ఉంచుతున్నారా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. మిగతా..2లో

## డెన్మార్క్ ప్రధానికి ట్రంప్ బెదిరింపులు..!


2

గ్రీన్‌లాండ్ కోసం ఆ దేశ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్ కు ట్రంప్ బెదిరింపులు

తాజాగా ఈ ఇద్దరు దేశాధినేతల మధ్య 45 నిమిషాల పాటు ఫోన్ కాల్ సంభాషణ

గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో తాము సీరియస్‌గా ఉన్నామన్న ట్రంప్

తమకు దానిని విక్రయించడంపై ఎలాంటి ఆసక్తి లేదని తేల్చిచెప్పిన ప్రధాని

తన ప్రతిపాదనను తిరస్కరించడంతో డెన్మార్క్ ప్రధానికి ట్రంప్ బెదిరింపులు

## మరో రికార్డ్‌కు అడుగు దూరంలో ఇస్రో..
## 100వ ప్రయోగానికి ముహూర్తం ఫిక్స్..!


2

ఢిల్లీ : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. స్వదేశీ క్రయోజెనిక్ దశతో కూడిన 100 వ రాకెట్ ప్రయోగానికి ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. 2025వ సంవత్సరం మొట్ట మొదటి కీలక రాకెట్ GSLV-F15 NVS-02 మిషన్ ప్రయోగానికి సన్నాహాలు చేస్తోంది. ఈమేరకు ఇస్రో శాస్త్రవేత్తలు సర్వం సిద్ధం చేశారు.

## వైఎస్ వివేకా గుండెపోటుతో
## చనిపోయారని ఎందుకు చెప్పానంటే..: విజయసాయిరెడ్డి


2

వివేకా చనిపోయాడని తనకు ఒక వ్యక్తి ఫోన్ చేసి చెప్పాడన్న విజయసాయిరెడ్డి

అవినాశ్ కు ఫోన్ చేస్తే.. పక్కనున్న మరో వ్యక్తికి ఇచ్చారని వెల్లడి

వివేకా గుండెపోటుతో చనిపోయారని పక్కనున్న వ్యక్తి చెప్పారన్న విజయసాయి

## రాష్ట్రానికి గూగుల్ వస్తే 'గేమ్ ఛేంజర్' అవుతుంది..
## పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామం: సీఎం చంద్రబాబు

- రానున్న రోజుల్లో ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడతాయన్న చంద్రబాబు
- గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ముందుకెళుతున్నామన్న సీఎం
- అగ్రిటెక్, మెడ్‌టెక్ రంగాలపై బిల్ గేట్స్ తో చర్చించినట్లు వెల్లడి
- పెట్టుబడులకు నెట్‌వర్క్ చేయడానికి దావోస్ పర్యటన ఉపయోగపడిందని వ్యాఖ్య
- దావోస్ పర్యటన వివరాలు వెల్లడించిన చంద్రబాబు

అమరావతి : ఏపీకి భారీ పెట్టుబడులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన కొనసాగింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా నాలుగు రోజుల




పాటు ఆయన ప్రఖ్యాత కంపెనీల ఈసీఓలు, ఛైర్మన్లతో వరుస భేటీలు నిర్వహించారు. ఈరోజు దావోస్ పర్యటన వివరాలను సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో మీడియాకు వివరించారు. దావోస్ పర్యటన విజయవంతమైందన్న సీఎం.. విధ్వంసమైన ఏపీని గాడిలో పెడుతున్నామన్నారు. కేవలం 7 నెలల్లోనే ఏపీ బ్రాండ్ ను పునరుద్ధరించామని పేర్కొన్నారు. త్వరలోనే ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రాబోతున్నాయని తెలిపారు. భవిష్యత్ లో ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా తయారుచేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. మిగతా..2లో

నాడు ఐటీ.. నేడు ఏఐ

తాను 4వ సారి సీఎం అయ్యాక ఏపీ బ్రాండ్ ను ప్రపంచమంతా ప్రమోట్ చేస్తున్నానని తెలిపారు. పరిశ్రమలు స్థాపనకు, పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, అనుకూలతలను వివరిస్తున్నానని చెప్పారు. దావోస్ పర్యటనలో 27 సమావేశాల్లో పాల్గొన్నానని చెప్పారు. 4 రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులు, 3 కాంగ్రెస్ సెషన్స్ కి హాజరయ్యారైటనట్లు తెలిపారు. మంత్రులు లోకేష్, భరత్... 33 మీటింగ్స్ లో పాల్గొన్నారని చంద్రబాబు చెప్పారు. అలాగే లోకేశ్ 5 రౌండ్ టేబుల్స్, 4 కాంగ్రెస్ సెషన్స్ కి హాజరయ్యారని తెలిపారు. కాంగ్రెస్ సెషన్ లో ఎనర్జీ, ఏఐ గురించి చర్చించామన్నారు. మహారాష్ట్ర, తెలంగాణ ముఖ్యమంత్రులతో కలిసి అడ్రస్ చేశామని తెలిపారు. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. ఏపీని పెట్రో కెమికల్ హబ్ గా తయారుచేసే అంశంపై చర్చించామన్నారు. ఏపీకి విశాలమైన సముద్రతీరం ఉంది. దాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై దృష్టి పెట్టామని సీఎం తెలిపారు.

పెట్టుబడులకు స్వర్గధామం ఏపీ

రాబోయే రోజుల్లో ఏపీకి భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. ఈ సారి దావోస్ లో మిగతా..2లో

## ఏపీ సీఎం చంద్రబాబుకు
## మైక్రోసాఫ్ట్ కో ఫౌండర్ బిల్ గేట్స్ గిఫ్ట్..




2లో

అమరావతి : మైక్రోసాఫ్ట్ కో ఫౌండర్, ప్రపంచ కుబేరుడు బిల్ గేట్స్ తనకు తన 'సోర్స్ కోడ్' బుక్ బహుమతిగా ఇచ్చారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కాలేజీని వదిలి మైక్రోసాఫ్ట్ సంస్థను ఎలా ప్రారంభించారు? ఆయన జీవనయాత్రనకు సంబంధించిన అనుభవాలు, పాఠాలను ఇందులో పొందుపరిచారని పేర్కొన్నారు. ఈ పుస్తకం చాలా మందికి స్ఫూర్తినిస్తుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. బిల్ గేట్‌కు ఆల్ ది బెస్ట్ తోపాటు కృతజ్ఞతలు చంద్రబాబు తెలిపారు. ఇటీవల దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఎకానమీ ఫోరమ్ సదస్సులో వీరిద్దరూ భేటీ అయిన సంగతి తెలిసిందే..! బిల్‌గేట్స్‌కు ధన్యవాదాలు తెలిపారు ఏపీ సీఎం చంద్రబాబు. ఈమేరకు బిల్‌గేట్స్‌పై సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. 'నా ప్రియ మిత్రుడు బిల్‌గేట్స్ తన రాబోయే పుస్తకం 'సోర్స్ కోడ్'ప్రతిని నాకు అందజేసినందుకు ధన్యవాదాలు' అని చెప్పారు. 'ఈ పుస్తకం ఆయన జీవనయాత్రను తెలియజేస్తుంది.

## ఢిల్లీ ఎన్నికలు..
## మూడో మేనిఫెస్టో
## విడుదల చేసిన అమిత్ షా


2

- ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు
- ఇప్పటికే రెండు మేనిఫెస్టోలు విడుదల చేసిన బీజేపీ
- ప్రజలను ఆప్ మభ్యపెడుతోందన్న అమిత్ షా

## మారుతున్న గుజరాత్ రూపురేఖలు..!

- ప్రధాని మోదీ ఆలోచనలకు అనుగుణంగా మారుతున్న గుజరాత్ రూపురేఖలు


2

న్యూఢిల్లీ : బహుళ జోన్‌లు ఉన్నాయి. బ్లాక్ 1: గేమ్స్ జోన్ , బ్లాక్ 2: అంకితమైన పికిల్ బాల్ కోర్టు, బ్లాక్ 3: బాక్స్ క్రికెట్ సౌకర్యాలు, బ్లాక్ 4: బాస్కెట్‌బాల్ కోర్టు, బ్లాక్ 5: ఫుడ్ జోన్, అలాగే రెండు పార్కింగ్ బ్లాక్‌లు ఏర్పాటు చేసింది అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్. అహ్మదాబాద్‌లో మరో 10, సూరత్‌లో 2, వడోదరలో 4, రాజ్‌కోట్‌లో 2 మరియు గాంధీనగర్ మహానగర్ పాలికాలోని 2 వంతెనలను ఈ చొరవ కింద ఇదే విధంగా మార్చనున్నారు. పట్టణ స్థలాల సామర్థ్యాన్ని పెంచాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. బ్రిడ్జి కింద నిరుపయోగంగా ఉన్న ప్రాంతాలను క్రీడా కేంద్రాలుగా మార్చాలని ప్రధానిమోదీ సూచించారు. ప్రధాని మోదీ సూచనల మేరకు గుజరాత్ ప్రభుత్వం వంతెనల కింద ఉపయోగించని న్యూఢిల్లీ : బహుళ జోన్‌లు ఉన్నాయి. బ్లాక్ 1: గేమ్స్ జోన్ , బ్లాక్ 2: అంకితమైన పికిల్ బాల్ కోర్టు, బ్లాక్ 3: బాక్స్ క్రికెట్ సౌకర్యాలు, బ్లాక్ 4: బాస్కెట్‌బాల్ కోర్టు, బ్లాక్ 5: ఫుడ్ జోన్, అలాగే రెండు పార్కింగ్ బ్లాక్‌లు ఏర్పాటు చేసింది అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్. అహ్మదాబాద్‌లో మరో 10, సూరత్‌లో 2, వడోదరలో 4, రాజ్‌కోట్‌లో 2 మరియు గాంధీనగర్ మహానగర్ పాలికాలోని 2 వంతెనలను ఈ చొరవ కింద ఇదే విధంగా మార్చనున్నారు. మిగతా..2లో

## అలాంటి చిత్రాలకు తప్పకుండా
## ప్రభుత్వ ప్రోత్సాహం
## ఉంటుంది: మంత్రి కోమటిరెడ్డి




2లో

- అర్థవంతమైన కథలతో వచ్చే చిత్రాలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందన్న మంత్రి
- కథాబలం ఉన్న మూవీలపై ఇండస్ట్రీ దృష్టిసారిస్తే బాగుంటుందని సూచన
- 'లవ్ యువర్ ఫాదర్' చిత్ర టీజర్‌ను విడుదల చేసిన మంత్రి కోమటిరెడ్డి
- 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాపై ప్రశంసలు

## తెలంగాణలో 4 కీలక పథకాలు ప్రారంభం
## : అధికారులకు సీఎం వార్నింగ్

- ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాపలై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- ఫిబ్రవరి మొదటి వారం నుంచి మార్చి 31లోగా అమలు జరిగేలా చూడాలి
- రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక గ్రామంలో సంక్షేమ పథకాలు ప్రారంభిస్తాం
- గ్రామాల్లోని లబ్ధిదారులకు పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి
- సీఎం సమీక్షకు సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రులు వెల్లడించారు



హైదరాబాద్ : ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాపలై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మిగతా..2లో

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



### ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్‌కు అరుదైన గౌరవం..

# ఆ బొమ్మలతో రిపబ్లి డే శకటం..

మొదటి పేజి తరువాయి

మహా కుంభమేళాకు ప్రచారం కల్పించేలా ఓ శకటం రూపొందించింది. అలాగే ఏపీ తరపున ఏటికొప్పాక లక్క బొమ్మల నమూనాతో శకటం ప్రదర్శించబోతున్నారు. వాస్తవానికి శతాబ్దల చరిత్ర కలిగింది ఏటి కొప్పాక లక్క బొమ్మలు. అంకుడుకరణ ఉపయోగించి చేతితో బొమ్మలు తయారుచేయడం ఇక్కడి ప్రత్యేకత. వాటికి సహజ సిద్ధ రంగులు అద్ది లక్క పెట్టి ఈ బొమ్మలకు జీవం పోస్తుంటారు అక్కడి కళాకారులు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనసు కూడా గెలుచుకున్నాయి ఈ బొమ్మలు. మనకి బాత్ లో ప్రత్యేకంగా ప్రస్తావించారు. 2017లో ఈ బొమ్మలకు జిఐ విశిష్ట గుర్తింపు కూడా దక్కింది. ప్రపంచవ్యాప్తంగా ఈ బొమ్మలకు ప్రత్యేక ఉంది. పర్యావరణ ఫ్రెండ్లీగా ఉండడంతోపాటు చిన్నపిల్లలు ఆడుకున్న ఎటువంటి హాని చేయని విధంగా ఉంటాయి. రిపబ్లిక్ డే పరేడ్లో పాల్గొంటున్న ఏటికొప్పాక లక్క బొమ్మల శకటానికి ఒక ప్రత్యేకత ఉంది. శకటంపై ఆదిదేవుడు విగ్నేశ్వరుడు, తిరుపతి వెంకటేశ్వర స్వామి తో పాటు పల్లె వాతావరణం అన్ని ప్రతిబిపించేలా బొమ్మలు, హిందూ సంప్రదాయంలో జరిగే వివాహ వేడుక వధూవరులు.. పురోహితుడు, సన్నాయి మేళం, వీణలు, హరిదాసు ఇతర దేవతామూర్తులతో రూపొందించారు. వాస్తవానికి ఇది ఒక కళాకారుడు రూపొందించిన అద్భుతమైన బొమ్మల సమూహం. ఎలమంచిలి మండలం యువ కళాకారుడు గొరసా సంతోష్కుమార్ ఈ నమూనాను తయారు చేశారు. ఏడో తరగతి వరకు చదువుకున్న సంతోష్.. పేరెంట్స్ హస్త కళాకారులు. వారి నుంచి నేర్చుకున్న హస్తకళకు పదును పెట్టి మనదేశ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా అద్భుతమైన బొమ్మను తయారు చేశాడు. సంతోష్ చేసిన బొమ్మల సమూహాన్ని నమూనాగా.. రాష్ట్ర ప్రభుత్వం సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక శ్రద్ధ చూపింది. అంకుడు కర్రతో తయారు చేసిన బొమ్మల నమూనాతో శకటాన్ని తయారు చేయించి రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్రానికి ప్రతిపాదించారు. ఆ నమూనా శకటానికి గ్రీన్ సిగ్నల్ లభించడంతో.. సంతోష్ కుమార్ ప్రతిభకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. డిల్లీ గణతంత్ర వేడుకలకు ఏటికొప్పాక బొమ్మల నమూనా ఎంపిక కవాడంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంతోష్ ను అభినందించారు. 'ఏటికొప్పాక బొమ్మలకు గుర్తింపు లభించడం మా కళాకారులకు లభించిన అరుదైన గౌరవం. హిందూ సాంప్రదాయాన్ని ప్రతిబింబించేలా దేవతామూర్తులు హిందూ వివాహ వేడుక పల్లె వాతావరణం తో ఈ బొమ్మల నమూనా తయారు చేశా. ప్రధానమంత్రి మోదీ మన్ కి బాత్ లో కూడా లక్క బొమ్మల కోసం ప్రస్తావించడం ఆనందంగా ఉంది. బొమ్మల తయారీకి కలప సమస్య కోసం ఆ డిప్యూటీ సీఎంకు వివరించారు. ఆయన ప్రత్యేకంగా చొరవ చూపి అంకుడు చెట్లను పెంచేలా అటవీ శాఖ అధికారులకు డైరెక్షన్స్ ఇస్తామన్నారు.' అని టీవీ9 తో అన్నారు కళాకారుడు సంతోష్.

### హైదరాబాద్ కిడ్నీ రాకెట్ లోతు

# రష్యాను తాకుతోందా?

మొదటి పేజి తరువాయి

ఇదిలా ఉంటే అలకనంద కిడ్నీ రాకెట్ లో రష్యా.. ఉక్రెయిన్ తో సంబంధాలు ఉన్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రి యజమాని డాక్టర్ సుమంత్ రష్యాలో ఎంబీబీఎస్ చేయటం.. అక్కడ యరాలజిస్టులతో తనకున్న సంబంధాలతో.. వారిని ఇక్కడకు పిలిపించి మూత్రపిండాల మార్పిడి సర్జరీలు చేయిస్తున్నట్లుగా తెలిసింది. అలకనంద వెబ్ సైట్ లో డాక్టర్ సుమంత్ తో పాటు.. ముగ్గురు విదేశీ వైద్యులను 'హెడ్ ఆఫ్ అలకనంద ఆస్పత్రి'గా పేర్కొన్నారు. వెబ్ సైట్ లో పేర్కొన్న ముగ్గురు విదేశీ వైద్యులు నిజంగానే ఆసుపత్రిలో భాగస్వాములా? లేదంటే సుమంత్ ఆ ఫోటోలను వాడుకున్నారా? అన్నది తేలాల్సి ఉంది. ఒకవేళ వారు నిజంగానే ఆసుపత్రి భాగస్వామ్యులైతే.. భారత్ లో సర్జరీలు చేసతునారా? అందుకు ఎంసీఐ లైసెన్సు తీసుకున్నారా? లాంటి ప్రశ్నలు తెర మీదకు వస్తున్నాయి. కొన్నేళ్ల క్రితం నల్గొండ కేంద్రంగా వెలుగు చూసిన కిడ్నీ రాకెట్ లోనూ.. దాతలు.. స్వీకర్తలనుతమిళనాడు.. కర్ణాటక మీదుగా శ్రీలంకకు తరలించి.. అక్కడ మూత్ర పిండాల మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ కేసులోనూ విదేశీ లింకులు ఉన్నా యన్న అనుమానాల్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ వ్యక్తం చేస్తోంది. ఇదంతా ఒక ఎత్తుఅయితే.. అసలీ సర్జరీలు ఎక్కడ జరిగి ఉంటాయి?అన్నదిప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ఎందుకుంటే.. అలకనంద ఆసుపత్రి లాంటి చిన్న ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడికి అవసరమైనంత టెక్నాలజీతో పాటు వసతులు ఉండవు. దీనికి తోడు.. ఈ సర్జరీకి వివిధ విభాగాలకు చెందిన వైద్యుల అవసరం ఉంటుంది. కానీ.. అలాంటి వసతులు అక్కడేమీ లేని నేపథ్యంలో.. సర్జరీలు ఎక్కడ జరిగి ఉంటాయన్నది తేలితే.. ఈ వ్యవహారం మరో మలుపు తిరుగుతుందని చెబుతున్నారు.

## డెన్మార్క్ ప్రధానికి ట్రంప్ బెదిరింపులు..!

న్యూఢిల్లీ : డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్ కోసం ఆ దేశ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్ ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ ఇద్దరు దేశాధినేతల మధ్య 45 నిమిషాల పాటు ఫోన్ కాల్ సంభాషణ జరిగింది. ఈ సందర్భంగా గ్రీన్‌లాండ్ విషయమై ఆయన తన అభిప్రాయాన్ని గట్టిగానే వినిపించినట్లు అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. ఇప్పటికే ట్రంప్ పలుమార్లు గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఇదే విషయమై ఈ ఇద్దరి మధ్య చర్చ జరిగింది. గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో తాము సీరియస్‌గా ఉన్నట్లు ట్రంప్ చెప్పగా.. దానిని ఫ్రెడెరిక్సన్ తోసిపుచ్చారు. తమకు దానిని విక్రయించడంపై ఎలాంటి ఆసక్తి లేదని తేల్చిచెప్పారు. ఇక తన ప్రతిపాదనను తిరస్కరించడంతో డెన్మార్క్ ప్రధానితో ట్రంప్ దూకుడుగా మాట్లాడారని, ఒక దశలో బెదిరింపులకు కూడా పాల్పడినట్లు అధికారులు తెలిపారు. డెన్మార్క్‌ను సుంకాలతో శిక్షిస్తామని ఈ ఫోన్‌కాల్‌లో ట్రంప్ హెచ్చరించినట్లు కథనం తెలిపింది. కాగా, డెన్మార్క్‌లో భాగంగా గ్రీన్‌లాండ్ స్వయంప్రతిపత్తి కలిగిన దీవిగా కొనసాగుతోంది. అయితే, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవాలని తన మనసులోని మాటను ట్రంప్ చెప్పడం ఇదే తొలిసారి కాదు. 2016లో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఆయన ఈ ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. గ్రీన్‌లాండ్‌లో రాగి, లిథియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉండడంతో అగ్రరాజ్యం వాటిపై దృష్టిపెట్టింది. ఈ నేపథ్యంలోనే గతంలో కూడా అప్పటి అధ్యక్షుడు హ్యారీ ట్రూమాన్ ఈ ద్వీపం కొనుగోలును ప్రతిపాదించారు. ఏకంగా 100 మిలియన్ డాలర్ల విలువ చేసే బంగారాన్ని ఇచ్చేందుకు ఆఫర్ చేశారు. కానీ, డెన్మార్క్ దానిని తిరస్కరించింది. గ్రీన్‌లాండ్ విక్రయానికి లేదని, భవిష్యత్తులో కూడా అమ్మే ప్రసక్తే లేదని ఆ దేశ ప్రధాని మ్యూట్ బౌరప్ ఎగిడే ఇటీవల స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

### మరో రికార్డ్‌కు అడుగు దూరంలో ఇస్రో..

## 100వ ప్రయోగానికి ముహూర్తం ఫిక్స్..!

మొదటి పేజి తరువాయి



GSLV-F15 భారతదేశ జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ 17వ రాకెట్ అని, పూర్తి స్వదేశీ క్రయో స్టేజ్‌తో కూడిన 11వ విమానమని ఇస్రో తెలిపింది. అందులో భాగంగానే ఇస్రో 2025 సంవత్సరంలో మొట్టమొదటి ప్రయోగం జిఎస్ఎల్వీ ఎఫ్15 రాకెట్ ప్రయోగం ఇస్రోకు 100వ ప్రయోగం కావడం ఓ విశేషం. ఈ ప్రయోగం ద్వారా NVS-02 నావిగేషన్ ఉపగ్రహాన్ని జియా ట్రాన్స్‌మిషన్ ఆర్బిట్ ఆర్బిట్ లోకి విజయవంతం గా పంపేందుకు శ్రీహరికోటలోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. భారత్ అంతరిక్ష ప్రయోగాల కోసం తొలుత అమెరికా, రష్యా దేశాలపై ఆధారపడి అక్కడ తయారుచేసిన ఉపగ్రహాలను 1960 %-% 1970 మధ్య కర్ణాటకలోని తుంబ రాకెట్ కేంద్రం నుంచి ప్రయోగించేవారు. ఆ తర్వాత 1979లో శ్రీహరికోటలో ఇస్రో ఆధ్వర్యంలో ప్రయోగాలను మొదలుపెట్టిన తొలి ప్రయోగం విజయవంతం కాలేదు. లోపాలను సరిదిద్దుకుని 1980లో ప్రయోగాన్ని విజయవంతం చేసిన ఇస్రో ఆ తర్వాత వెనక్కు చూడలేదు. ఒక్కొక్క అడుగు విజయం సాధిస్తూ నేడు ప్రపంచ దేశాలు ఔరా అనిపించేలా కీలక ప్రయోగాలను చేపడుతోంది. స్వదేశీ అవసరాల కోసం అవసరమైన ఉపగ్రహాలను ప్రయోగించేందుకు ఇతర దేశాలపై ఆధారపడ్డ ఇస్రో, నేడు ఎన్నో దేశాల అవసరాలను తీర్చడంలో అందరిని ఆకర్షిస్తోంది. త్వరలోనే మానవ సహిత ప్రయోగాలకు సిద్ధమవుతున్న ఇస్రో.. తాజాగా మరో రికార్డుకు అడుగు దూరంలో ఉంది. కేవలం కొద్ది గంటలు మాత్రమే మిగిలి ఉంది. తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్(షార్) రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పడినప్పటి నుండి ఇస్రో ఎన్నో రాకెట్ ప్రయోగాలకు వేదిక కావడం విశేషం. ఇస్రో శాస్త్రవేత్తలు జనవరి 29వ తారీఖున ఉదయం 6 గంటల 23 నిమిషాలకు శ్రీహరికోట నుండి ప్రయోగిస్తున్న జిఎస్ఎల్వి ఎఫ్15 రాకెట్ ప్రయోగం 100వది. దీంతో ఇస్రో మరో మైలు రాయిని దాటడం భారత దేశానికి ఒక గర్వ కారణం కావడంతో ఇస్రోలో సంబరాలకు ఆరోజు వేదిక కాబోతోంది. 2025 జనవరి 29వ తారీఖున ఉదయం 6గంటల 23 నిమిషాలకు GSLV-F15 రాకెట్ ప్రయోగం ద్వారా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపకల్పన దాల్చిన NVS-02 (ఎన్ వి ఎస్ జీరో టు) అనే ఉపగ్రహాన్ని 36,000 వేల కిలోమీటర్ల దూరం ఎత్తున ఉన్న నిర్దేశిత కక్ష %+టూ% అర్బిట్‌లోకి ఉపగ్రహాన్ని పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు షార్ కేంద్రంగా అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ ఉపగ్రహాన్ని కక్షలోకి పంపిన అనంతరం, కక్షలో తిరుగుతూ భారతదేశ నావిగేషన్ వ్యవస్థను విస్తరించడంలో కీలక పాత్ర పోషించనుంది. ముఖ్యంగా ఆర్మీ రంగానికి, సైనిక, నావికా దళాల కార్యకలాపాలకు, వ్యూహాత్మక అనువర్తనాలను ఛేదించడంలోనూ సహాయపడనుంది. అలాగే, భూగోళ నావిగేషన్‌ను మెరుగుపరచడంలోనూ, సముద్రంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్తున్న సమయంలో ఎక్కువ మత్స్య సంపద ఉన్న ప్రాతాలను గుర్తించి వేటకు వెళ్లేందుకు ముందస్తు సమాచారం అందించనుంది. ఈ ఎన్‌వీఎస్-జీరోటూ ఉపగ్రహం ఉపయోగపడనుంది. దీని బరువు 2,250 కేజీలు. సుమారు10 ఏళ్ల పాటు కక్షలో తిరుగుతూ సేవలు అందిస్తుందని ఇస్రో అధికారులు తెలిపారు. ఇస్రో 2024 డిసెంబర్ 30 న ప్రయోగించిన పీఎస్ఎల్వీ సి60 రాకెట్ ప్రయోగం ద్వారా 99 రాకెట్ ప్రయోగాలు పూర్తి చేసుకున్న ఇస్రో, 2025 జనవరి 29వ తారీఖున 100వ రాకెట్ ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. ఈ ప్రయోగం విజయంతో ఇస్రో 100 ప్రయోగాలు పూర్తి చేసుకుని రికార్డ్ సాదించనుంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన జియోసింక్రోనస్ శాటిలైట్ తరహాలో ఇది ఎనిమిదవ రాకెట్ ప్రయోగం కావడం విశేషం. అయితే జిఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగ పరంపరలో ఈ ప్రయోగం 17వది కాగా.. GSLV-F15 రాకెట్ ప్రయోగం ఇస్రోకు ఈ ప్రయోగంతో 100వ ప్రయోగం కానుంది. దీంతో ఇస్రో మరో మైలురాయిని దాటనుంది.

# దావోస్ పర్యటనకు ఆద్యుడిని నేనే.. 1997 నుంచి వెళుతున్నా: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



1997లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి హోదాలో దావోస్ లో పర్యటించానని చంద్రబాబు తెలిపారు. అప్పటి నుంచి సీఎంగా ఉన్న ప్రతి టర్మ్ లోనూ దావోస్ లో పర్యటించి రాష్ట్రానికి విదేశీ పరిశ్రమలను తీసుకొచ్చానని వివరించారు. ఒకప్పుడు ఐటీ గురించి అంతా మాట్లాడుకునే వారని, ఆ సమయంలో తాము హైటెక్ సిటీ నిర్మించామని చంద్రబాబు గుర్తుచేశారు. తొలుత హైటెక్ సిటీని రికార్డు సమయంలో నిర్మించామని, అది పూర్తయ్యాక కంపెనీలను ఆహ్వానించామని వివరించారు. అక్కడ హైటెక్ సిటీతో పాటు సైబర్ సిటీ నిర్మాణం చేపట్టామని తెలిపారు. అప్పట్లో తాను, ఎస్ఎం కృష్ణ విదేశీ పెట్టుబడుల కోసం ఎంతో కష్టపడ్డామని గుర్తుచేసుకున్నారు. 1995 లో ఇన్ ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), ఇప్పుడు 2025లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ (ఏఐ) యుగమని చంద్రబాబు చెప్పారు. తొలినాళ్లలో దావోస్ వెళ్లినపుడు హైదరాబాద్ పేరు చెబితే ఎవరికీ తెలిసేది కాదని, అదెక్కడ ఉందని అడిగే పరిస్థితి ఉండేదని తెలిపారు. అప్పట్లో హైదరాబాద్ కు సరైన ఎయిర్ పోర్ట్ కూడా లేదని చెప్పారు. అలాంటి సమయంలో హైటెక్ సిటీని 14 నెలల్లోనే నిర్మించి, విదేశీ కంపెనీలను ఆహ్వానించామని వివరించారు. అప్పట్లో ఐటీ, ఇప్పుడు ఏఐ యుగం కొనసాగుతోందన్నారు. దావోస్ పర్యటనలో భాగంగా బిల్ గేట్స్ ను కలిశానని, ఆయన కూడా హైదరాబాద్ గురించి ప్రస్తావించారని చెప్పారు. అప్పట్లో తాను హైదరాబాద్ ను ప్రమోట్ చేసిన విషయాన్ని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ను ప్రమోట్ చేస్తున్న విషయాన్ని బిల్ గేట్స్ గుర్తుచేశారన్నారు. విధ్వంసానికి గురైన ఆంధ్రప్రదేశ్ ను ప్రమోట్ చేసేందుకు అన్ని వేదికలనూ ఉపయోగించుకుంటానని చంద్రబాబు వివరించారు.

**భవిష్యత్ లో గ్రీన్ హైడ్రోజనే..**

భవిష్యత్ లో ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఇండస్ట్రీలు, గ్రీన్ హైడ్రోజన్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు మాత్రమే ప్రాధాన్యం ఉంటుందని చంద్రబాబు తెలిపారు.

ఈసారి దావోస్ లో ఎక్కువగా గ్రీన్ ఇండస్ట్రీపైనే చర్చ జరిగిందని గుర్తుచేశారు. దాని తర్వాతి స్థానంలో ఏఐపైన చర్చ జరిగిందని వివరించారు. పకృతి వ్యవసాయం ముందుముందు ప్రాధాన్యం సంతరించుకుంటుందని, ఏపీలో ఇప్పుడు 10 లక్షల మంది పకృతి వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. 'దావోస్ అంటే క్రైటీరియా కాదు. అదొక నెట్ వర్కింగ్. ప్రభుత్వ అధినేతలే కాదు పారిశ్రామికవేత్తలూ చాలామంది వస్తారు. వారితో నెట్ వర్కింగ్ చేసుకోవాలి. నాలెడ్జ్ పెంచుకోవడం కోసమే దావోస్ కు వెళ్లాలి. అక్కడి నెట్ వర్క్ ను, పరిస్థితులను గమనించి ప్రపంచ పోకడను అర్థం చేసుకోవడంతో పాటు భవిష్యత్తు ఏ రంగానిది, ఎటువైపు అభివృద్ధి జరుగుతుందనేది ఊహించి అటువైపు రాష్ట్రాన్ని నడిపించాలి' అని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు.

దావోస్ లో తాను, మంత్రి లోకేశ్, మంత్రులు, అధికారులు.. ఇలా అందరమూ అన్ని వేదికలపై ఏపీని ప్రమోట్ చేశామని చంద్రబాబు పేర్కొన్నారు. జూరిచ్ లో దాదాపు 500 మంది తెలుగు వాళ్లు తనను కలిశారని, అందులో చాలామంది కంపెనీలు పెట్టి విజయవంతంగా నడిపిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం వంద దేశాల్లో తెలుగువాళ్లు ఉన్నారని, వచ్చే ఐదేళ్లలో ప్రపంచంలోని అన్ని దేశాల్లో తెలుగువాళ్లు ఉంటారని చంద్రబాబు పేర్కొన్నారు.

### వైఎస్ వివేకా గుండెపోటుతో

## చనిపోయారని ఎందుకు చెప్పానంటే..: విజయసాయిరెడ్డి

అమరావతి : రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు గురైతే... గుండెపోటుతో చనిపోయారని మీరెందుకు అబద్ధం చెప్పారని విజయసాయిని మీడియా ప్రశ్నించింది. దీనిపై విజయసాయి స్పందిస్తూ... వివేకా చనిపోయినట్టు ఒక వ్యక్తి తనకు ఫోన్ చేసి చెప్పాడని... వెంటనే తాను కడప ఎంపీ అవినాశ్ రెడ్డికి ఫోన్ చేశానని తెలిపారు. అవినాశ్ రెడ్డి పక్కన ఉన్న మరో వ్యక్తికి ఫోన్ ఇచ్చారని... వివేకా గుండెపోటుతో చనిపోయారని సదరు వ్యక్తి తనకు చెప్పారని... అదే సమాచారాన్ని తాను మీడియాకు తెలియజేశానని విజయసాయి తెలిపారు. వివేకా గుండెపోటుతో చనిపోయారని అవినాశ్ రెడ్డి మీకు చెప్పారా? అని ప్రశ్నించగా... ఈ విషయంపై గుచ్చిగుచ్చి అడగొద్దని కోరారు. తాను అవినాశ్ కు ఫోన్ చేసిన మాట నిజమని... అవినాశ్ పక్కనున్న వ్యక్తికి ఫోన్ ఇచ్చిన విషయం కూడా వాస్తవమని తెలిపారు. అవినాశ్ పక్కనున్న వ్యక్తి చెప్పిందే తాను మీడియాకు తెలిపానని అన్నారు.

### ఢిల్లీ ఎన్నికలు..

## మూడో మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

న్యూఢిల్లీ : ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ, ఆప్, కాంగ్రెస్ పార్టీలు శక్తివంచన లేకుండా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. ఢిల్లీ ఓటర్లను ఆకట్టుకునేలా అన్ని పార్టీలు ఆకర్షణీయమైన హామీలను గుప్పిస్తున్నాయి. ఈసారి ఎలాగైనా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. ఇప్పటికే బీజేపీ రెండు మేనిఫెస్టోలను విడుదల చేసింది. తాజాగా మూడో మేనిఫెస్టోను కేంద్ర హోం మంత్రి అమిత్ షా విడుదల చేశారు. సంకల్ప్ పత్ర-3 పేరుతో మూడో మేనిఫెస్టోను అమిత్ షా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు ఆగిపోవని చెప్పారు. అన్ని హామీలను బీజేపీ నెరవేరుస్తుందని తెలిపారు. అమిత్ షా విడుదల చేసిన మేనిఫెస్టోలో 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ విజన్, కీలక వాగ్దానాలను పొందుపరిచారు. మేనిఫెస్టో అంటే విశ్వతనీయత అని, తాము ఇచ్చినవి ఫేక్ వాగ్దానాలు కావని అమిత్ షా అన్నారు. 1.08 లక్షల మంది ప్రజలు, 62 వేల గ్రూపుల సలహాలు, సూచనలు తీసుకుని ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా మేనిఫెస్టోను రూపొందించామని తెలిపారు. ఢిల్లీ ప్రజలను ఆప్ మభ్యపెట్టే ప్రయత్నంచేస్తోందని అమిత్ షా విమర్శించారు. జల్ బోర్డ్ స్కామ్, డీటీసీ స్కామ్, సీసీటీవీ స్కామ్, మెడికల్ టెస్ట్ స్కామ్, ఎక్సైజ్ స్కామ్ వంటి కుంభకోణాల్లో ఆప్ చిక్కుకుందని అన్నారు. ఢిల్లీకి ఉజ్వల భవిష్యత్తును ఇచ్చే బీజేపీని ఎన్నుకోవాలని ఓటర్లను కోరారు.

### ఏపీ సీఎం చంద్రబాబుకు

## మైక్రోసాఫ్ట్ కో ఫౌండర్ బిల్ గేట్స్ గిఫ్ట్..

మొదటి పేజి తరువాయి

ఇది ఒక అంతర్దృష్టిపూర్వక, ప్రేరణాత్మక పఠనం అవుతుంది' అంటూ బిల్‌గేట్స్‌కు తన శుభాకాంక్షలు తెలిపారు సీఎం చంద్రబాబు.ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌లో వేట కొనసాగించారు సీఎం చంద్రబాబు. మూడ్రోజుల పాటు పలు కంపెనీల ఛైర్మన్లు, సీఈవోలతో సమావేశమయ్యారు చంద్రబాబు. ఏపీలో పెట్టబడులు పెట్టాలని కోరారు. పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరపారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, పెట్రోనాస్, పెప్సికో ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలోనే మైక్రోసాఫ్ట్ కో ఫౌండర్ బిల్ గేట్స్‌తో భేటీ అయ్యారు. గతంలో వీరికి ఉన్న అనుబంధాన్ని మరోసారి పంచుకున్నారు. మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రావల్సిందిగా బిల్ గేట్స్‌ను ఏపీ సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు తన జీవిత ప్రయాణానికి సంబంధించిన పుస్తకాన్ని సీఎం చంద్రబాబుకు అందజేశారు.

## మారుతున్న గుజరాత్ రూపురేఖలు..!

మొదటి పేజి తరువాయి



పట్టణ స్థలాల సామర్థ్యాన్ని పెంచాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. బ్రిడ్జి కింద నిరుపయోగంగా ఉన్న ప్రాంతాలను క్రీడా కేంద్రాలుగా మార్చాలని ప్రధాని మోదీ సూచించారు. ప్రధాని మోదీ సూచనల మేరకు గుజరాత్ ప్రభుత్వం వంతెనల కింద ఉపయోగించని ప్రాంతాలను క్రీడా కేంద్రాలుగా మారుస్తోంది. ప్రజా స్థలాలను పునరుజ్జీవింపజేయడానికి, ఆరోగ్యం, ప్రజా శ్రేయస్సు, సంస్కృతిని పెంపొందించడానికి గుజరాత్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇటీవల గుజరాత్ పర్యటనలో, ప్రధాని మోదీ ఫ్లై ఓవర్ బ్రిడ్జిల కింద ప్రాంతాన్ని సముచితంగా ఉపయోగించుకోవాలని గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వానికి చూసించారు. తద్వారా యువత క్రీడలలో పాల్గొనేందుకు, వృద్ధులు తమ సమయాన్ని గడిపేందుకు, ఆహార దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి, ఎలాగే ఎందరికో ఉపాధి లభిస్తుంది. కొన్ని బ్లాక్‌లను పార్కింగ్ కోసం కేటాయించాలని, స్టాళ్ల ద్వారా స్థానిక ఆహారాన్ని ప్రోత్సహించాలని గుజరాత్ ప్రభుత్వం నిర్ణయించింది. కొన్ని బ్లాక్‌లను పార్కింగ్ కోసం కేటాయించాలని, స్టాళ్ల ద్వారా స్థానిక ఆహారాన్ని ప్రోత్సహించాలని గుజరాత్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇలా ఏర్పాటు చేసే స్టాళ్లలో స్వయం సహాయక బృందాల ద్వారా మహిళలకు ఎక్కువ ఉపాధి కల్పించాలని ప్రధాని మోదీ సూచించారు. పిల్లలు క్రీడలలో పాల్గొనడానికి, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండటానికి ఈ సౌకర్యాలు సహాయపడాలని ప్రధాని అభిప్రాయపడ్డారు. మోదీ ఆలోచనలకు అనుగుణంగా అండర్‌బ్రిడ్జ్ స్థలాలను శక్తివంతమైన క్రీడా కేంద్రాలుగా మార్చేంది అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. ఖాళీ స్థలాలను వినూత్న అవసరాలకు ఉపయోగించారు. అహ్మదాబాద్‌లోని నార్త్-వెస్ట్ జోన్‌లోని గోటా వార్డ్‌లోని సిఐఎంఎస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద హోంమంత్రి అమిత్ షా అలాంటి ఒక సదుపాయాన్ని ప్రారంభించారు. అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ రూ. 3.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన నార్త్-వెస్ట్ జోన్‌లోని గోటా వార్డ్‌లోని సిఐఎంఎస్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సైన్స్ సిటీ వైపు కొత్తగా నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభించారు. అనంతరం ప్రముఖులు క్రీడా ప్రాంగణంలో వివిధ విభాగాలను సందర్శించారు. అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ద్వారా ఇస్కాన్ నుండి పక్వాన్ వరకు విస్తరించి ఉన్న రాబోయే ప్రతిష్టాత్మక రహదారి ప్రాజెక్ట్‌పై ప్రదర్శనను కేంద్ర హోం మంత్రి పరిశీలించారు.

### తెలంగాణలో 4 కీలక పథకాలు ప్రారంభం: అధికారులకు సీఎం వార్నింగ్

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. (జనవరి 26న) ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ ప్రారంబి.స్తామన్నారు. వీటితోపాటు రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ప్రారంభిస్తామని సీఎం రేవంత్ చెప్పారు. హైదరాబాద్ మినహా అన్ని మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. .ఒక్కో పథకానికి ఒక్కొక్కరు చొప్పున నలుగురు అధికారులను నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచి మార్చి 31లోగా అమలు జరిగేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రామాల్లోని లబ్ధిదారులకు పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగవద్దని స్పష్టం చేశారు. అనర్హులకు లబ్ధి చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా హెచ్చరించారు. సీఎం సమీక్షకు సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రులు వెల్లడించారు. జనవరి 26న లాంఛనంగా పథకాలు ప్రారంభిస్తామని చెప్పామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గ్రామసభలు నిర్వహించి అర్హత కలిగిన లబ్ధిదారుల వద్ద దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఆదివారం( జనవరి 26) రాష్ట్రంలో రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పథకాలు ప్రారంభిస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ పథకాలు ఇస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. వ్యవసాయయోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందిస్తామన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ అనేది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. మనిషికి ఆరు కిలోల సన్న బియ్యం అందిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక గ్రామంలో సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

#### అలాంటి చిత్రాలకు తప్పకుండా ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుంది: మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్ : ఆదర్శవంతమైన, అర్థవంతమైన కథలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే చిత్రాలకు తప్పకుండా ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. భారీ బడ్జెట్‌తో సినిమాలు తీశామని, టికెట్ల ధరలు పెంచాలంటూ, అదనపు షోలకు అనుమతి ఇవ్వాలని కాకుండా కథాబలం ఉన్న మూవీలపై ఇండస్ట్రీ దృష్టిసారిస్తే బాగుంటుందని తెలిపారు. శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా ఎస్పీ చరణ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'లవ్ యువర్ ఫాదర్' చిత్ర టీజర్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర నటీనటులు, సాంకేతిక నిపుణులు, దర్శక నిర్మాతలను అభినందించారు. అలాగే సంక్రాంతి కానుకగా వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాపై మంత్రి ప్రశంసలు కురిపించారు. చిన్న సినిమాగా విడుదలై భారీ చిత్రాలతో సమానంగా కలెక్షన్స్ రాబట్టిందని కొనియాడారు.

### రాష్ట్రానికి గూగుల్ వస్తే 'గేమ్ ఛేంజర్' అవుతుంది..

### పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, నేచర్ ఫామింగ్, ఏఐ, డీప్ టెక్ గురించే అందరూ మాట్లాడారు. ప్రపంచంలోని ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు ఒక చోట కలిసే కేంద్రం దావోస్. సివిల్ ఏవియేషన్ జ్యూరిక్, పెట్రోలియమ్ గ్యాస్ మలేషియన్ కంపెనీ, డీపీ వరల్డ్, ఏపీ మోలార్, మెరెస్క్, డెమెన్ హోల్డింగ్ బీవీ, గ్లోబల్ హెడ్, వాల్ మార్ట్ , పెప్సికో వంటి కంపెనీల ప్రతినిధులను కలిశాను. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. అమరావతిలో పాటు రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి ఉన్న అవకాశాలను వివరించాము. రూ. 96 వేల కోట్ల పెట్టుబడితో రామాయపట్నంలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ను బీపీసీఎల్ ఏర్పాటు చేయబోతోంది. అనకాపల్లి దగ్గర రూ. 1.35 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పటు కాబోతోంది. అలాగే రూ. 1.87 లక్షల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతోంది. కాకినాడ కేంద్రం గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయబోతోన్నాము. గ్రీన్ ఎనర్జీలో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నాము. సీఐఐ, ఐఎండీ సహకారంతో అమరావతిలో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నాము. సింగపూర్ లో బిజినెస్ స్కూల్ లో ఐఎండీ బెస్ట్ యూనివర్సిటీ . ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విద్యాసంస్థలను వారే మన అమరావతికి తీసుకొస్తారు. న్యాచురల్ ఫామింగ్ లో ఏపీ దేశానికే నమూనాగా తయారుచేయాలని ప్రణాళిక సిద్ధం చేశామని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.

ప్రధాని మోదీ నాయకత్వంలో బలమైన శక్తిగా భారత్

భవిష్యత్ లో మనదేశానికి ప్రపంచ వ్యాప్తంగా స్వర్ణయుగం రాబోతోంది. యువత మనకు అదనపు బలం. జీడీపీ వృద్ధిరేటులోనూ మన దేశం సుదీర్ఘ కాలం అగ్రస్థానంలో నిలవబోతోంది. ఆనాడు హైటెక్ సిటీని 14 నెలల్లో కట్టాము. నేటికీ ఐటీ అంటే హైటెక్ సిటీనే. సైబరాబాద్ నగరాన్నే నిర్మించాం. ఆనాడు మేము మీడియా సిటీ మొదలుపెడితే మీరు హైటెక్ సిటీ నిర్మించారని దుబాయ్ లో కొందరు పారిశ్రామిక వేత్తలు గుర్తుచేశారు. 1995 ఐటీ... 2025లో ఏఐ అని నేను దావోస్ లో చెప్పాను. ఆనాడు నేను ప్రపంచమంతా తిరిగి ఐటీ గురించి చెప్పి హైదరాబాద్ కు కంపెనీలు తీసుకొచ్చాను. హైస్కూళ్లు లేని రంగారెడ్డి జిల్లాలో 200 ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చాను. దీని వల్ల చదువుకున్న యువత వచ్చారు. అవకాశాలు వచ్చాయి. ఐటీలో శిక్షణ ఇస్తూనే ఇంగ్లీషులోనూ శిక్షణ ఇప్పించాము. ఉద్యోగం అడగటం కాదు... ఉద్యోగం ఇచ్చే స్థాయికి రావాలని నేను ఆనాడు మన వాళ్లకు చెప్పాను. నేను జ్యూరిచ్ కి వెళ్లినప్పుడు 12 దేశాల నుంచి 600 మంది తెలుగువారు వచ్చారు. వారిలో 30 శాతం పారిశ్రామికవేత్తలే. అమెరికాలో ఎక్కువ తలసరి ఆదాయం మన తెలుగువారికే వస్తోంది. అమెరికన్ల తలసరి ఆదాయం 60 వేల డాలర్లు కాగా మన వారిది లక్షా 20 వేల డాలర్లు. మన తెలుగు అమెరికాలో 12వ భాష. 100 దేశాల్లో తెలుగువారు ఉన్నారు. రాబోయే ఐదేళ్లలో అన్ని దేశాల్లో మనవారే ఉంటారు. 2047నాటికి వెల్త్ లో మన దేశం అగ్రభాగంలో నిలవనుంది. అందులో 30 శాతం మన తెలుగువారే ఉంటారు. సాధారణమైన వ్యక్తులను అసాధారణమైన వ్యక్తులుగా తయారుచేసేందుకు నేను ప్రయత్నిస్తున్నాను. ప్రపంచానికి సేవలందించే హబ్ గా ఇండియా తయారుకాబోతోంది. విజయవాడలో కూర్చునే గ్లోబల్ స్థాయిలో పనిచేసే రోజులు రాబోతున్నాయి. నేను విదేశాల్లో ఉన్న మన తెలుగువారికి ఒకటే చెప్పాను. అక్కడే ఉండి పనిచేస్తూ స్వదేశానికీ సేవలు చేయాలని చెప్పాను. గ్రామాల్లో విప్లవం మొదలైంది. విదేశాల్లో ఉంటున్న పిల్లలు సొంతూరు వస్తే ఉండటానికి మంచి ఇళ్లు కడుతున్నారు.

విధ్వంసం నుంచి వికాశం వరకూ

ఐదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి 7 నెలల్లో ఊహించని ప్రగతి సాధించాము. మన రాష్ట్రాన్ని పెట్రో హబ్ గా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాము. మ్యానిఫ్యాక్చరింగ్ లో గ్రీన్ ఎనర్జీ వినియోగం పెంచాల్సి ఉంది. ఏపీకి గూగుల్ వస్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. దావోస్ లో గూగుల్ హెడ్ తో మాట్లాడాము. అలాగే టీసీఎస్ రాకతో విశాఖలో ఐటీ విప్లవం వస్తుంది. 10 వేలమందికి ఉద్యోగ, ఉపాధి లభించనుంది. కేంద్ర సహకారంతో రాష్ట్రం ముందుకెళ్తోంది. అమరావతిలో పనులు వేగంగా జరుగుతున్నాయి. 2027 నాటికి పోలవరం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము.రైల్వే జోన్ కు ప్రధాని శంకుస్థాపన చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 13,500 కోట్ల ప్యాకేజీని కేంద్రం ఇచ్చింది. 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళ్తున్నాము. 2025-26లో జీఎస్ డీపీ 15 శాతం వృద్ధి చెందితే రాష్ట్ర సంపద రూ. 18.47 లక్షల కోట్లకు చేరుతుంది. సామాన్యుల ఆదాయం పెంచి, మెరుగైన జీవన ప్రమా ణాలు అందించడమే లక్ష్యంగా ముందుకుపోతున్నాము. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పేదల అభివృద్ధికి పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నాము. సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా పాలన అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు.

వ్యవస్థలను నాశనం చేసి మాపై విమర్శలా?

గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వాళ్లు తమను విమర్శిస్తున్నారని చంద్రబాబు అన్నారు. ఐదేళ్లలో రూ.1000 కోట్ల ప్రాజెక్టయినా తెచ్చారా అని ప్రశ్నించారు. పెట్టుబడుల కోసం దావోస్ వెళితే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక వ్యక్తి మీద కోపంతో ఒక వ్యవస్థను నాశనం చేయడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదని చంద్రబాబు తెలిపారు. సింగపూర్ ప్రభుత్వానికి నేటికీ విశ్వసనీయత ఉందన్నారు. అమరావతికి అడగగానే మాస్టర్ ప్లాన్ ఉచితంగా తయారుచేసిచ్చారని సీఎం గుర్తు చేశారు. కానీ వారి మీద కేసులు పెట్టి వేధించారని దుయ్యబట్టారు. అమరావతి బ్రాండ్ నాశనం చేశారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ అధికారులారా రైతన్నను ఆదుకోండి



నార్పల (జనం రిపోర్టర్ ):మండల కేంద్రంలో గల వెంకటాంపల్లి గ్రామంలో ఒక రైతు వ్యవసాయం సాగు చేయడానికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుండా కొందరి ఒత్తిళ్లతో విద్యుత్ అధికారులు చేస్తున్నారని, తద్వార ఏ పంటలు పండించలేకపోతున్నానని, ఇప్పటికే దానిమ్మ పంట దాదాపుగా చెట్లు ఎండిపోయాని మీడియాకు తెలిపారు. మా పొలంలో ఇప్పటివరకు దాదాపుగా 40 బోర్లు వేయించానని, ఏ ఒక్క బోరులోను నీరు రాకపోగా మా ఇంటి వద్ద ఒక బోర్ వేపించగా, ఆ బోరు నీరుని మా పొలము దగ్గరికి వచ్చేలా చేయడానికి విద్యుత్ చాలా అవసరం. విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి వచ్చిన విద్యుత్ అధికారులు కొందరి ఒత్తిళ్లకు ప్రలోపబడి కనెక్షన్ ఇవ్వకుండా తమన్నా వేధిస్తున్నారని తెలిపారు. రెవెన్యూ అధికారులు ఎన్ఓసీలు ఇచ్చినప్పటికీ అధికారులు కొందరు తమకు న్యాయం చేయలేకపోతున్నారని తెలిపారు. సత్వరమే అధికారులు స్పందించి తమకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చి ఆదుకోవాలని లేదంటే తమకు ఆత్మహత్య శరణ్యమని మీడియాకు తెలిపారు.

రైతు మీడియాతో మాట్లాడుతూ

# జాతీయ ఎస్సీ కమిషన్ ప్రధాన కార్యాలయంలో

## కేంద్ర లేబర్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీలు,ఇపిఎఫ్ఓ డైరెక్టర్స్, ఇఎస్ఐసి సీనియర్ అధికారులతో సమీక్ష సమావేశం...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 25.శనివారం ఢిల్లీ లో జాతీయ ఎస్సీ కమిషన్ ప్రధాన కార్యాలయంలో జాతీయ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ తన ఛాంబర్ లో కేంద్ర లేబర్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీలు, ఇపిఎఫ్ఓ డైరెక్టర్స్, ఇఎస్ఐసి, డైరెక్టర్స్, సీనియర్ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి,ప్రధాన్ మంత్రి రోజ్గార్ ప్రొటెసాన్, యోజన, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీన్ కౌషాల్య యోజన,ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్-ధన్,అసంఘటిత కార్మికుల జాతీయ డేటాబేస్ స్కీంల పై సంక్షేమ పథకాలు గురించి, ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న లేబర్ కార్మికులకు విస్తృత ప్రచారం చేస్తూ అవగాహన సదస్సులు, నిర్వహించాలని సూచించారు.బ్యాక్ లాగ్ ఖాళీలు,ఉద్యోగ నియామకాలు, ప్రమోషన్స్



గురించి ఎస్సీలకు రావాల్సిన స్కీములపై, నైపుణ్యం, సెమీ నైపుణ్యం హైస్కిల్డ్, నైపుణ్యం లేని ప్రమోషన్లు విషయంలో త్వరితగా, ముఖ్యంగా డిప్లమా ఐటిఐ ఒకేషనల్ ట్రైనింగ్ చేసినటువంటి కాంట్రాక్ట్ కార్మికులకు స్కిల్డ్ గా గుర్తించి, వేతనాలు పెంచాలని ఆదేశించినారు. ప్రతి సంవత్సరం ప్రావిడెంట్ ఫండ్ స్లిప్పులను కాంట్రాక్ట్ కార్మికులకు అందించాలని ఆదేశించారు.ఇ ఎస్ ఐ హాస్పిటల్లో సిక్ పొందిన కాంట్రాక్ట్ కార్మికులకు, ప్రభుత్వం ద్వారా రావలసిన సిక్ లీవ్ డబ్బులను త్వరితగా ఇవ్వాలని కూడా ఆదేశించారు.మినిమం వేజెస్ మెయింటెన్ చేయనిపి ఎఫ్ కట్టని కాంట్రాక్టర్లపై, యాజమాన్యాలు తగు చర్యలు తీసుకోవాలని, స్వయంగా ఢిల్లీ నుండి ఒక బృందం వెళ్లి పర్యవేక్షించాలని ఆదేశించారు. ముఖ్యంగా తెలంగాణలో అతిపెద్ద భారీ పరిశ్రమల కలిగినటువంటి రామగుండం లో ఎన్టీపీసీ రామగుండం థర్మల్ పవర్ స్టేషన్లు, సింగరేణి కాలరీస్ కేసోరం సిమెంట్ ఫ్యాక్టరీ టి ఎస్ జెన్కోలలో లేబర్ కార్మికులకు స్కీం ల పై, విస్తృత ప్రచారం చేస్తూ అవగాహన సదస్సులు, నిర్వహించాలని సూచించారు. రామగుండం ను సి గ్రేడ్ నుండి బి గ్రేడ్ కావాలని మార్గదర్శకాలు కనుగొనాలని, జాతీయ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ సూచించడం జరిగింది.

# రెడ్డిగూడెం వాసులకు గవర్నర్ అవార్డులు ప్రదానం



అశ్వారావుపేట(జనం రిపోర్టర్ ): (తెలంగాణం):ప్రారంభంలో ఓటు హక్కు విలువ గురించి వెనుకబడిన కొండరెడ్ల కులస్థులకు మొదటి ఓటు ప్రాధాన్యత లో యువతకు మొదటిగా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఐటీడీఏ పిఓ శ్రీ. బి. రాహుల్ ఆదేశాల మేరకు రెడ్డిగూడెం గ్రామం నుండి ఇద్దరిని పంపడం జరిగింది.అశ్వారావుపేట మండలం, రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఉమ్మల చిన్నవెంకటరెడ్డి -పద్మ దంపతుల కూతురు ఉమ్మల సరోజినీ, యట్లా పోతురెడ్డి-ధనలక్ష్మి దంపతుల తనయుడు యట్లా సందీప్ రెడ్డి వివరించారు. ఈ క్రమంలో వారు వివరించిన తీరుకు రాజ్ భవన్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా వారికి అవార్డు ప్రదానం చేశారని గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.

# దాతలందరికీ ధన్యవాదములు!!!



నార్పల (జనం రిపోర్టర్ ): నార్పల మండల కేంద్రంలో గత మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో పాత బస్టాండ్ లోని శివాలయం గుడికెదురుగా ఆటోలో ఉన్న బ్యాటరీ వైర్ షార్ట్ సర్క్యూట్ వలన సంభవించిన మంటలలో ఆటో పూర్తిగా కాలిపోగా, అందులో ఉన్న సామాన్లు కూడా కాలిపోయాయి. ఆస్తి నష్టం సుమారుగా నాలుగు లక్షల రూపాయల దాకా ఉంటుంది. బాధితుల్ని ఆదుకోవడానికి నార్పల మండల ప్రజలు ఎప్పుడూ ముందుంటారని, దాతల ద్వారా తమకు 70 వేల రూపాయల దాకా నిధులు సమకూరాయని బాధితులు తెలిపారు. ఫోన్ పే ద్వారా తమకు 7000 రూపాయల దాకా వచ్చాయని, అలాగే రోజు తమకు ఆహారం అందించిన వారికి, వస్త్రాలు దానం చేసిన వారికి, పప్పు ధాన్యాలు,బియ్యము వంటి వస్తువులు దానమిచ్చిన వారందరికీ బాధితులు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా తమను ఆదుకోవడంలో మండల పాత్రికేయులందరూ ఎంతో కీలక పాత్ర వహించారని తెలిపారు. అలాగే నార్పల ప్రజలందరూ తమ పట్ల చూపిన ఆదరాభిమానాలకు తాము ఏమిచ్చినా తక్కువేనని తెలిపారు.



# చలో విజయవాడ నా యీ బ్రాహ్మణ





పెదకాకాదు(జనం రిపోర్టర్ ):28 1 2025 మంగళవారం 11 గంటలకు వేదిక తుమ్మలపల్లి కళాక్షేత్రం విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ల ప్రమాణస్వీకారం ఆహ్వానం ఈ సమావేశమునకు ముఖ్య అతిథులు. మంత్రి శ్రీమతి ఎస్ కవిత గారు మంత్రి కొల్లూ రవీంద్ర గారు విజయవాడ ఎంపీ శ్రీ కేశనని శివ నాగ్ గారు చిన్న గౌరవ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు గారు సృజన చౌదరి గారు శ్రీ గద్య రామ్మోహన్ గారు టిటిడి బోర్డు నంబర్ శ్రీ వైద్యం శాంతారావు గారు శ్రీ వినకొండ సుబ్రహ్మణ్యం గారు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు కావున ఈ కార్యక్రమము విజయవంతం చేయుటకు పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయి బ్రాహ్మణ సోదరులు ఈ కార్యక్రమం విజయవంతము చేయాలని మున్నంగి శివశేషయ్య తెలియజేశారు గుంటూరు జిల్లా అధ్యక్షులు మాదళ్ళ వెంకటేశ్వరరావు గారు తెలుగుదేశం పార్టీ సాధికారక కమిటీ గుంటూరు జిల్లా కళాకారుల సంఘం జిల్లా ఇంచార్జ్ మున్నంగి బాజీరావు గుంటూరు జిల్లా ప్రచార కార్యదర్శి. కొమ్మూరు మల్లికార్జున్ రావు గారు పథకాన్ని మండలం సంగం నాయి బ్రాహ్మణ ఇంచార్జ్ కాకాని సుబ్బారావు గారు జిల్లా నాయకులు అద్దంకి రవి గారు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలులో

# అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

## ఎమ్మెల్యే ధూళిపాళ్ళ...

పెదకాకాని(జనం రిపోర్టర్ ): రైతులు మోసగించి ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వానికి అడ్డదారిలో ధాన్యాన్ని విక్రయించి సొమ్ము చేసుకుంటున్న దళారులపై కఠిన చర్యలు తీసుకుంటామని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారు హెచ్చరించారు. ఇటీవల కొందరు రైతులు దళారుల చేతిలో దగా పడి భారీ స్థాయిలో నష్టపోయినట్లు మా దృష్టికి వచ్చిందని, ధాన్యం కొనుగోలు చేసే ఏజెన్సీ, సంస్థలోని కొందరు ఉద్యోగులతో పాటు, రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది, మిల్లర్లు, ట్రేడర్స్, దళారులు కుమ్మక్కై రైతులు వద్ద నుంచి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసి అదే రైతుల పేరుతో ప్రభుత్వానికి ఎక్కువ ధరతో అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు... రైతుల సమాచారం మేరకు విచారణ జరిపితే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయని దీనిపై ప్రభుత్వం నుండి సమగ్ర విచారణ చేయిస్తామని తెలిపారు. రైతులను మోసగించే ఇలాంటి దళారుల వ్యవస్థ పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులను హెచ్చరిస్తున్నాం. రైతులు కూడా ఈ విషయాలపై అవగాహన ఉండి దళారులకు ఇవ్వవద్దని తెలిపారు. ఒకవేళ ఇచ్చినట్లు విచారణలో తేలితే దళాలకు సహకరించినట్లు విచారంలో బయటపడితే ప్రభుత్వం నుండి వచ్చే అన్ని రాయితీ, సబ్సిడీలు భవిష్యత్తులో నిలిచిపోతాయని హెచ్చరిస్తున్నాం... కూటమి ప్రభుత్వం రైతులకు న్యాయం చేసేలా మద్దతు ధర సన్నరకం రూ. 1740 లకు కొనుగోలు చేయడమే కాకుండా 48 గంటల్లోపు రైతు ఖాతాకు నగదు జమ చేస్తుంది. ప్రభుత్వ ఆశయాలను తూట్లు పొడిచే వారికి, వారికి సహకరిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నామని తెలియజేశారు...

# సంగారెడ్డి లో జరుగు సిపిఎం

# రాష్ట్ర 4 వ మహాసభలకు తరలిన నాయకులు



**(జనం రిపోర్టర్ ): జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం తెలంగాణ రాష్ట్ర మహాసభల సందర్భంగా జరుగుతున్న భారీ బహిరంగ సభకు వనపర్తి జిల్లా నుండి సిపిఎం నాయకులు కార్యకర్తలు వందలాదిగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అమరచింత సీనియర్ సిపిఎం నాయకులు మహమ్మద్ మండల కార్యదర్శి జిఎస్ గోపి మాట్లాడుతూ సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగబోతున్నాయని అన్నారు. భారీ బహిరంగ సభకు వనపర్తి జిల్లాలోని వివిధ మండలాలు గ్రామాల నుండి 100 మంది తరలి వెళ్లారని ,జిల్లా నుండి 500 మంది తరలి వెళ్లారని తెలిపారు. సిపిఎం రాష్ట్ర మహాసభ సందర్భంగా**



**జరుగుతున్న భారీ బహిరంగ సభకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి. రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథులుగా పాల్గొంటారని అన్నారు. 25 నుండి 28 తారీకు వరకు జరుగు మహాసభల్లో తెలంగాణ రాజకీయాల పైన ప్రత్యామ్నాయ విధానాల పైన చర్చించి రాజకీయ విధానం రూపొందించడం జరుగుతుంది. తెలంగాణ ప్రజా సమస్యలపై అనేక తీర్మానాలు చేసి భవిష్యత్తు కర్తవ్యాలను తీసుకోవడం జరుగుతుంది. గత మూడు సంవత్సరాల నుంచి తెలంగాణలో సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాలను, పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుంది .సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు బయలుదేరిన వనపర్తి నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం .రాజు ,సిపిఎం సీనియర్ నాయకులు వి .నాగేశ్వర్ అడ్వకేట్ ,ఎస్ .నారాయణ, సి. పుల్లయ్య, వెంకట్ రెడ్డి సిపిఎం వనపర్తి పట్టణ కార్యదర్శి పరమేశ్వర చారి, పట్టణ కమిటీ సభ్యులు డి .కురుమయ్య ,జి. బాలస్వామి, గంధం మదన్, గంధం గట్టయ్య, హనుమంతు, మద్దిలేటి, ఉమా ,బాల పీరు., ఎం. మన్యం, ఎల్లయ్య, రత్నయ్య, డి. బాలరాజు, డి. ఆంజనేయులు మండల నాయకులు బి వెంకటేష్ ఎస్.అజయ్ ఎ.బుచ్చన్న. టీ రాఘవేంద్ర.కాకి శీను. సుజ్ఞానం.చంటి.తిరుమలి శ్రీనివాసులు. షేక్ పాషా తదితరులు ఉన్నారు.**

# మూడు కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....





రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 25. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ ,అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని సదుద్దేశంతో గ్రామ సభలు పెట్టడం జరిగింది. ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ...అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవద్దు, ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దుమన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు, రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా అలాగే,



మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పథకం వర్తించేలా చేస్తామని ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి, ఈ జనవరి 26 కు కొంత మందికి, మిగతా వారికి దశలవారీగా ఈ పథకాలు అమలు చేయబోతున్నాం.300 కోట్ల రూపాయల నిధులతో రామగుండం నియోజకవర్గం లో సిసి రోడ్, డ్రైనేజీ, త్రాగునీరు, దర్గా కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది, రామగుండంలో 1800 విద్యుత్ పవర్ ప్లాంట్ ను త్వరలో ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం, ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా బండల వాగు ప్రాజెక్ట్ లోకి నీరు అందించి ఆ ప్రాంతం రైతులకు ప్రభుత్వం అండగా ఉంటాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ , ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు ,మాజీ కార్పొరేటర్లు ,వివిధ విభగల అధ్యక్షులు,తదితరులు ఉన్నారు.

# రాజవొమ్మంగిలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో మండల అధికారులు,ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఆధ్వర్యంలో శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని వారు గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు ప్రాముఖ్యతను స్థానిక ప్రజలకు వివరించారు అనంతరం అల్లూరి సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు ఈకార్యక్రమంలో తహశీల్దార్ ఎ సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని తెలిపారు అర్హత కలిగి ఓటు హక్కు లేనివారు సంబంధిత కార్యాలయం వద్దకు వచ్చి ఓటరు గుర్తింపు నమోదు చేయించుకోవాలన్నారు ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు,సర్పంచ్ రమణి,ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు,కనిగిరి వీరబాబు,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ప్రలోభాలకు లోనుకాకుండా

# ప్రతి ఒక్కరు ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలి

# -చింతూరు ఐ.టి.డి.ఏ

# ప్రాజెక్ట్ ఆఫీసర్ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్



ఎటపాక (జనం రిపోర్టర్ ):చింతూరు, జనవరి 25: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి, ఎన్నికల సమయంలో ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చింతూరు ఐ.టి.డి.ఎ ప్రొజెక్ట్ ఆఫీసర్ %డ% సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ కోరారు . జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చింతూరు మండల రెవెన్యూ విభాగం, తహసీల్దార్ యస్. చిరంజీవి బాబు ఆధ్వర్యంలో చింతూరు ఐ.టి.డి.ఎ. కార్యాలయం నుండి చింతూరు సెంటర్ వరకు ప్లకార్డులు, నినాదాలతో భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించి ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. తొలుత శ్రీ అపూర్వ భరత్ పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి తాను కూడా ర్యాలీలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ పి.అంబేద్కర్, తహసీల్దార్ కార్యాలయం నుండి విఘ్నేష్,మల్లు దొర, రామచంద్ర, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ మీరా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం , అధ్యాపకులు యం.శేఖర్, జి.వెంకటరావు, యన్.యస్.యస్.ఆఫీసర్ జి.సాయికూమార్, యస్.అప్పనమ్మ, ఆర్.సి.హెచ్.నాగేశ్వరరావు,యన్ .రమేష్,బి.శ్రీనివాసరావు, యన్.వి.వి.యస్.యన్.మూర్తి,. జె.ఎలిజబెత్,బి.అప్పలనాయుడు,కె.గణేశ్, డి.శ్రీనివాసరావు తదితర అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం ఐ.టి.డి.ఎ. సెమినార్ హాల్లో నిర్వహించిన అవగాహన సదస్సులో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వినియోగంపై వక్తలు అవగాహన కల్పించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో నిర్వహించిన వ్యాసరచన,వక్తృత్వం, క్విజ్ పోటీల విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇరువురు సీనియర్ ఓటర్లను ప్రాజెక్ట్ ఆఫీసర్ అపూర్వ భరత్ ఘనంగా సన్మానించారు.





# నేడు మద్యం దుకాణాలు బంద్




పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణ మండల పరిధిలో నేడు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు బార్ అండ్ రెస్టారెంట్లు, మద్యం దుకాణాలు మూసివేస్తున్నట్లు పొన్నూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిఐ రమేష్ శనివారం మీడియా తెలిపారు. గణతంత్ర దినోత్సవం రోజున ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ హెచ్చరికలకు మద్యం దుకాణ యజమానులు సహకరించాలని ఆయన సూచించారు.

## అంగన్వాడి ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం.




పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్ట్ అధికారిణి సరికొండ వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పొన్నూరు మండలంలో 4,పెదకాకాని మండలంలో 4 చేబ్రోలు మండలంలో3 అంగన్వాడి కేంద్రాలలో ఆయా పోస్టులు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 9వ తేదీ లోపు ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు పొన్నూరు ప్రాజెక్టు కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు.

## ప్రభుత్వ ఆసుపత్రల పారిశుద్ధ్య కార్మికుల నాలుగు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ కి ఏఐటీయూసీ వినతి.




(వనపర్తి జిల్లా ప్రతినిధి) (జనం రిపోర్టర్ ):తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు నాలుగు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేశారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని వనపర్తి జిల్లా పరిధిలోని ఖిల్లా ఘనాపూర్, రేవల్లి, ఆత్మకూరు,విపనగండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐటిసి రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కార్యాలయ పేషిలో టీవీవిపి కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:-వైద్య విధాన పరిషత్ పరిధిలోని జిల్లా ఏరియా సామాజిక ప్రభుత్వ ఆసుపత్రులలో పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులు సంబంధిత ఏజెన్సీ కాంట్రాక్టర్లు సకాలంలో వేతనాలు అందించడం లేదని అన్నారు. మూడు రోజుల అతిపెద్ద సంక్రాంతి పండుగ పూట కూడ ఆసుపత్రి కార్మికులు జీతాలు రాక పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ కాంట్రాక్టర్లను అడుగుతే ప్రభుత్వం నుండి బడ్జెట్ రావడం లేదని డుంక తిరుగుడు సమాధానాలు చెబుతున్నారని వాపోయారు.వేతనాలు లేక కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని అన్నారు.కనుక నాలుగు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ప్రతి నెల జీతాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, వేతనాలు చెల్లించకుండా వేధింపులకు గురి చేస్తున్న ఏజెన్సీ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ:-వారం రోజులో కార్మికులకు పెండింగ్ వేతనాలు అందిస్తామని,వేతన బడ్జెట్ కోసం వైద్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనరసింహ దృష్టికి తీసుకెళు ్లతామని హామీ ఇచ్చారు.

## పొన్నూరులో జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ




పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఈఆర్వో టీవీ విజయలక్ష్మి ప్రారంభించారు. ఉన్నతమైన పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగం కల్పించిన ఓటును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ర్యాలీలో నినాదించారు. జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. తాసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ మున్సిపల్ ఆర్ వో వెంకటేశ్వరరావు, మున్సిపల్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి వెలుగు ఓటు

పెదకాకాని(జనం రిపోర్టర్ ):అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తమ ఓటు హక్కును పొందాలని కవి సామాజికవేత్త పాతినేని తులసి మోహన్ శనివారం నాడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తాతినేని తులసి మోహన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో విలువైనది ఓటు అన్న విషయం అందరు గుర్తించాలని తాను ఓటు హక్కు ఓటు విలువపై అనేక కవితలు నినాదాలు రాసి మేధావుల ప్రశంసలు ఎన్నో పొందానన్నారు ఓటరు చైతన్యవంతంగా ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే ఈ సువిశాల భారత దేశంలో ప్రజాస్వామ్యం ద్వేదిపమానంగా వెలుగొంది తోందన్నారు ఇట్లు తాతినేని తులసి మోహన్

# బీసీలను విడగొట్టి రాజ్యాన్ని పరిపాలించడమే అగ్రవర్ణాల ఉద్దేశం

## 60 శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారు

### ఓట్లు వేసే యంత్రాలుగా బీసీలు పార్టీల వారీగా విడిపోయి ఉన్న స్థానిక ఎన్నికల్లో మన ఓట్లు మనమే వేసుకుందాం బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్



ఆత్మకూరు వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):పార్టీల వారీగా చీలిపోయి ఉన్న బీసీలను విడగొట్టి రాజ్యాన్ని అగ్రవర్ణాలు పరి పాలిస్తున్నాయని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్ ఆరోపించారు. శనివారం ఆయన వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ఆర్ఎంపీ అతిథి గృహంలో స్థానిక విలేకరులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని అన్నారు. బీసీ, ఎస్సీ లను విడగొట్టి రాజ్యాధికారాన్ని అగ్రవర్ణాలు వారి ఆధీనంలో ఉంచు కున్నారని ఆరోపించారు. రాజ్యాధికారం కోసం బీసీ లందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు మక్తల్ లో బీసీ వాదం బలంగా ఉండడం వల్లే బిసి అభ్యర్థి ఎమ్మెల్యేగా ఇక్కడ గెలిచారని గుర్తు చేశారు. ఏ పార్టీ బీసీలు టికెట్ ఇచ్చిన ఆ అభ్యర్థిని గెలిపించే బాధ్యత మనందరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని అది బీసీ పోరాటాల ఫలితంగానే నేడు అమలు చేసేందుకు ఆ పార్టీ సన్నద్ధమైంద. బీసీల పోరాటం వల్లే రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుల గణనకు జీవో జారీ చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 29 వల్ల బీసీలు ఉద్యోగాలలో ఎంతో నష్ట పోయారన్నారు. గ్రూప్ 1 లో ఎలాంటి రిజర్వేషన్ లేకుండా నోటిఫికేషన్ తెలంగాణ రాష్ట్రంలో ఇవ్వడాన్ని తప్పుపట్టారు. జీవో 29 తెచ్చి బీసీలకు ఉద్యోగాలు రాకుండా చేశారని ఆరోపించారు. దేశంలో ఎవరు అడగకపోయినా అగ్రవర్ణాలు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ తెచ్చి బీసీలకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ వల్ల గతంలో పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో బీసీలకు 130 మార్కులు వచ్చిన కానిస్టేబుల్ ఉద్యోగం రాలేదని అదే ఈ డబ్ల్యూ ఎస్ అభ్యర్థికి 70 మార్కులు వచ్చిన ఉద్యోగం వచ్చిందని గుర్తు చేశారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ కి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో బీసీలు ఐక్యంగా పోరాడుతున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ఓట్లు మనమే వేసుకోవాలని బిసి నినాదంతో ముందు కెళ్తున్నామన్నారు. బీసీలు ప్రజా ప్రతినిధులుగా ఉంటే పార్లమెంటులో వచ్చే ఇలాంటి బిల్లును అడ్డుకోవచ్చని ఆయన సూచించారు. ప్రధానంగా బీసీలు ఎస్సీ ఎస్టీలు ఐక్యంగా ఉండి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి మండల అధ్యక్షులు రమేష్ యాదవ్, మాల శంకర్ ,గంగాధర్ గౌడ్, పాండురంగ, నాగేశ్వర్, వంశీ, నవీన్, కృష్ణకాంత్, నరేష్ ఆనంద్,చింటూ, రాజు, రవి రెడ్డి, కర్ణ పాల్గొన్నారు.

### బీసీ సమాజ్ మండలాధ్యక్షులుగా రమేష్ యాదవ్ ఎన్నిక

బీసీ సమాజ్ ఆత్మకూరు మండల అధ్యక్షులుగా రమేష్ యాదవ్ నియమితులయ్యారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో రమేష్ యాదవ్ ను మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ వేరకు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్ రమేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. తనను మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షునికి రమేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో బీసీలను చైతన్యవంతం చేసి స్థానిక ఎన్నికల్లో బీసీ అభ్యర్థి గెలిపిన ఒక కృషి చేస్తానని అన్నారు.

## రామగుండం ఎన్టీపిసిలో

### శీతాకాల బాలికల సాధికారత మిషన్ 2024 ముగింపు వేడుకలు....






రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 25.శీతాకాలం బాలికల సాధికారత మిషన్ - 2024 ముగింపు వేడుక శనివారం కాకతీయ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం దీపం వెలిగించడంతో ప్రారంభమై, అనంతరం బాలికల సాధికారత మిషన్ బాలికల గొప్ప సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్ చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ, బాలికలను అభినందిస్తూ, వారి కృషి, అంకితభావాన్ని, దానిలో చురుకుగా పాల్గొన్నందుకు వారిని అభినందించించారు.జనవరి 21, 2025న. ప్రారంభమైన రిఫ్రెషర్ శిక్షణ . ఈ శిక్షణ యొక్క ప్రధాన లక్ష్యం 2024 మే నెలలో







జరిగిన ఒక నెల వర్క్‌షాప్‌లో బాలికల సాధికారత మిషన్ ఇచ్చిన అభ్యాస పురోగతిని అనుసరించడం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో 60 మందికి పైగా బాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఎస్




అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత, అన్ని విభాగాల జనరల్ మేనేజర్ లు, హెడ్ ఆఫ్ హెచ్ఆర్ ,డి ఎం ఎస్ సీనియర్ సభ్యులు, యూనియన్, అసోసియేషన్ల ప్రతినిధులు, సాధికారత మిషన్ బాలికల తల్లిదండ్రులు, ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

## అమరచింత లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



అమరచింత వనపర్తి ప్రతినిధి(జనం రిపోర్టర్ ):అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు శనివారం జాతీయ ఓదారుల దినోత్సవం అధికారులు విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ముందు విద్యార్థులతో అధికారులు మానవహారాన్ని నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా అధికారులు విద్యార్థులు ప్రతిజ్ఞ. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తహసిల్దార్ తెలిపారు. రాజ్యాంగం లో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఓటు అనే ఆయుధంతో సరైన నాయకున్ని ఎన్నుకునే హక్కు మనకు రాజ్యాంగ కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్ సింగ్ తో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## హనుమకొండ లో విజయవంతమైన డిజెఎఫ్ ఐదవ రాష్ట్ర మహాసభ....




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 25.అక్రిడేషన్ ప్రాతిపదిక ఆవశ్యకత లేనటువంటి జర్నలిజం లక్ష్యంగా ముందుకు సాగుతున్న డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ లోని, శుక్రవారం శారదా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన 5వ. రాష్ట్ర మహాసభలో రాష్ట్ర నలు మూలల నుండి 400 మందికి పైగా, వివిధ పత్రికల్లో పని చేసే జర్నలిస్టులు పాల్గొని రాష్ట్ర మహాసభను విజయవంతం చేశారని, డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హనుమకొండలోని శారద ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన 5వ. రాష్ట్ర మహాసభ లో వ్యవస్థాపక అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడే ఏకైక అసోసియేషన్ డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అని తెలియజేశారు. రాష్ట్రం నలుమూలల్లో జర్నలిస్టుల ఇబ్బందుల సమయాల్లో, అక్కడ




వారి పక్షాన నిలబడే, పోరాడే అసోసియేషన్ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మాత్రమే అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమం జాతీయ కార్యదర్శి సబ్బితం లక్ష్మణ్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి కుమార్, ఉపాధ్యక్షులు మాతంగి శివరాజ్, కన్నూరి రాజు, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మహంకాళి సంపత్, వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడిపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిలు పోతుల జాన్, కల్లెపల్లి సతీష్, కోశాధికారి పెయ్యాల రమేష్, సమన్వయ కమిటీ వైస్ చైర్మన్ చాట్ల ఆశాద్రి, ప్రచార కార్యదర్శి కన్నం అవినాష్, రజిత, వోడ్నాల పద్మ -తిరుపతి ,లక్ష్మణ్ గౌడ్, సురేష్, లవన్ కుమార్, పెద్దపల్లి జిల్లా నుంచి 40 మంది విలేకరులు వివిధ జిల్లా కమిటీ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జనం
ఆదివారం - 26 -జనవరి-2025

# రామగుండం కార్పొరేషన్ సర్వ సభ్యసవేశం....

ముఖ్య అతిథిగా పాల్గొన్నా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్....



రామగుండం:(జనం రిపోర్టర్ ): రామగుండం:జనవరి 25. రామగుండం నియోజకవర్గంలోని రామగుండం కార్పొరేషన్ లో చివరి సర్వ సభ్య సమావేశం మేయర్ బంగి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, రామగుండం కార్పొరేషన్ లో



కార్పొరేట్ ర్లు గా ప్రజలకు సేవ చేయనికి ఇన్ని రోజులుగా వీరందరికి అవకాశం రావడం జరిగింది , ఇప్పటి వరకు రామగుండం అభివృద్ధి కోసం వీరు అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది కార్పొరేటర్ల కు శుభాకాంక్షలు ,మీరు ప్రజా జీవితంలో ఇంకా అనేక సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఉండాలి.రామగుండం అభివృద్ధి నా బాధ్యత, రామగుండం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా, మీ అందరి అభిప్రాయలు తీసుకొని ముందుకు పోతానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రామగుండంలో మార్పు మొదలైందని రానున్న రోజుల్లో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, మున్సిపల్ శాఖ, సహకారంతో రామగుండానికి పూర్వ వైభవం తీసుకువస్తామని



ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం కౌన్సిల్ హాల్ లో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన, 16వ. సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో పాటు ఇన్చార్జి కమిషనర్ జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు పాల్గొన్నారు. రేపటితో పదవీకాలం ముగియడంతో కొందరు కార్పొరేటర్లు గత స్మృతులను గుర్తుచేసుకొని కంటతడి పెట్టుకున్నారు. మిగతా కార్పొరేషన్ల మాదిరిగా కాకుండా రామగుండం కార్పొరేషన్ లో పూర్తిగా ఐదు సంవత్సరాల పాటు ఇలాంటి అవిశ్వాసం పెట్టకుండా పాలకవర్గాన్ని కొనసాగించిన కార్పొరేటర్లకు,మేయర్ అనిల్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తమ తమ డివిజన్ల లో పెండింగ్ లో ఉన్న పనులతో పూర్తిచేసేలా ఎమ్మెల్యే సహకరించాలని పలువురు కార్పొరేటర్లు రాజ్ ఠాకూర్ ను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎమ్మెల్యేగా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, తనపై నమ్మకంతో ఘన విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను చేరవేస్తూ, నగర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

## అంబేద్కర్ అమిత్ షా లపై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు తిప్పుకొట్టేందుకే అంబేద్కర్ సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం



ప్రతిపాడు,(జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా..ప్రతిపాడు నియోజకవర్గం.ప్రత్తిపాడులో నైపుణ్య మహిళా కళాశాలలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమంను బిజెపి ప్రతిపాడు మండల అధ్యక్షులు వూట వీరబాబు అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు, స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ కర్రి ధర్మరాజు,బిజెపి సీనియర్ నాయకులు సింగిలిదేవి సత్తిరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించేందుకు దేశ ప్రముఖులందరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అవకాశం కల్పించిన మహోన్నత దేశం భారతదేశం అని



ఆయన అన్నారు.ఇటీవల కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ,బిజెపి సీనియర్ నాయకులు, దేశ హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని రాహుల్ గాంధీ అనడం విడ్డూరమని, రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తిప్పుకొట్టేందుకు అంబేద్కర్ సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం గణతంత్ర దినోత్సవానికి ముందుగా నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో పెద్దలు ప్రత్తిపాడు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు, పూర్వ అధ్యక్షులు కంద వీర స్వామి, నైపుణ్య డిగ్రీ కళాశాల చైర్మన్ గట్ రెడ్డి సత్తిబాబు, మరియు ప్రిన్సిపాల్ ఈగల రాంబాబు, గున్నబత్తుల రాజుబాబు , నాణిబిల్లి శ్రీనివాస్, రామకుర్తి సూర్యనారాయణ , ఊట భాస్కర్ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనియున్నారు

# జాతీయ ఓటు హక్కు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిన్నారం తహశీల్దార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విద్యార్థులతో భారీ ర్యాలీ




జిన్నారం (జనం రిపోర్టర్ ):జిన్నారం మండల కేంద్రంలోఓటు హక్కు వినియోగించడంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకై ప్రతి ఏట జనవరి 25 రోజున ఈసీ దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ ఓటర్ల దినోత్సవంని జిన్నారం మండల కేంద్రంలో తహసిల్దార్ బిక్షపతి, ఎంఈఓ కుమారస్వామి ,ఉపాధ్యాయులు ,విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి నినాదాలు చేస్తూ కార్యక్రమాని ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభం ఓటు అని భారత పౌరులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు 18 సంవత్సరాలు నిండిన పౌరులు ఓటు హక్కును నమోదు చేసుకోని ప్రతి ఎన్నికల్లో పాల్గొన్నాలని ప్రజాస్వామిక విలువలను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎస్ఐ నాగలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ ,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో మోహన్ భగవత్‌పై ఫిర్యాదు







కుత్బుల్లాపూం(జనం రిపోర్టర్ ):కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సీఐ మల్లేష్, సురారం పోలీస్ స్టేషన్ సీఐ భరత్ కుమార్, దుండిగల్ ఎస్ఐ శంకర్ కి ఫిర్యాదు చేశారు.వివాదాస్పద వ్యాఖ్యలు రామ మందిర ప్రతిష్ఠాపన సందర్భంగా మోహన్ భగవత్ చేసిన భారతదేశం నిజమైన స్వాతంత్ర్యం అప్పుడే సాధించింది అనే వ్యాఖ్యలు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను అవమానించడమే కాకుండా, దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని యువజన కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. అలాగే ఆదివాసీలపై దేశ వ్యతిరేకులు అనే వ్యాఖ్యలు మత అసహనాన్ని ప్రోత్సహించేలా ఉన్నాయని వారు తెలిపారు.మోహన్ భగవత్‌పై దేశద్రోహం, విద్వేషాలను ప్రోత్సహించడం, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యల కింద కేసులు నమోదు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు, ప్రతి పౌరుడు ఐక్యంగా స్పందించాలి దేశ సార్వభౌమత్వం, ప్రజాస్వామ్యం, జాతీయ సమగ్రతను కాపాడేందుకు ఇటువంటి వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాచారం మౌనిష్ యాదవ్, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి ప్రుధ్వీ రాజ్, యువజన కాంగ్రెస్ 129, 128 డివిజన్ వైస్ ప్రెసిడెంట్లు కార్తిక్ , జగన్ ,దుండిగల్ మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,రామ్, బాబు యాదవ్, సుధీర్, బాబు ముదిరాజ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి. ఎంపీపీ భవనం



పొన్నూరు (జనం రిపోర్టర్ ):మండలాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి సత్ఫలితాలు సాధించాలని ఎంపిపి భవనం పద్మలీల కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. వ్యవసాయ శాఖ మండల అధికారి డేగల వెంకటరామయ్య మాట్లాడుతూ రబీ సీజన్లో పంట వేసినటువంటి ప్రతి రైతు పంటను నమోదు చేసుకోవాలని కోరారు. అందుకు సంబంధించినటువంటి సాధారణ ప్రీమియమును రైతులే చెల్లించాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి కే శ్రీనివాసరెడ్డి పదవ తరగతి విద్యార్థుల పట్ల తీసుకుంటున్నటువంటి చర్యల గురించి వివరించారు. విద్యుత్ శాఖ ఏఈ వెంకట్ నారాయణ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మెరుగైన విద్యుత్తును అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గృహ నిర్మాణ శాఖ ఏఈ జానీ భాష మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాలలో డిమాండ్ సర్వే జరుగుతుందన్నారు. ఈ సర్వేలో ఇల్లు అవసరమైనటువంటి వారు పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో రీ సర్వే జరుగుతుందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద వల్లభ రావు పాలాన్ని ఎంపిక చేసుకొని అక్కడ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో పచ్చలుతాటిపర్రు, దండమూడి గ్రామాల్లో జరిగినట్లు చెప్పారు. అయితే ఆయా గ్రామాల్లో కొన్ని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వాటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని నూటికి నూరు శాతం సర్వేను విజయవంతం చేసేందుకు కృతనిచ్చేయంతో సిబ్బంది పనిచేస్తున్నట్లు చెప్పారు. వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల పరిధిలో జరుగుతున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. సమావేశంలో ఎండిఓ గుమ్మ చంద్రశేఖర రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ - ధర్మమైనది :ఓయూ జెఏసి నేత దరువు అంజన్న

మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం

: మేకల నరసింహ మాదిగబీసీ సంఘాలు మద్దతు ఈయడం హర్షినియం

దుడ్డు రాహుల్ మాదిగ భారీగా తరలిన బిసి,దళిత సంఘాల నేతలు



కుత్బుల్లాపూర్ (జనం రిపోర్టర్ ): కుత్బుల్లాపూర్ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ మాదిగ,మాదిగ ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ జరగాలని జరుగుతున్న పోరాటం ధర్మబద్ధమైనదని ఓయూ జేఏసీ నేత దరువు అంజన్న అన్నారు,శనివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గండి మైసమ్మలో చౌరస్తాలో జరిగిన ప్రదర్శనను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,1994న మొదలైన ఉద్యమం నేటికీ నిరంతరంగా కొనసాగుతున్న వైనాన్ని ఆయన కొనియాడారు, 30 సంవత్సరాల ఉద్యమ కాలంలో ఎందరో మాదిగ వీరులు అమరులయ్యారని వారి త్యాగం వృధా కాదని రేపు జరగబోయే ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ దానికి అంకితమని ఆయన అన్నారు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకొని నేడు ఏర్పడ్డ తెలంగాణ లో సైతం అందరూ ముఖ్యమంత్రులు ఎస్సీ ఏబిసిడి



వర్గీకరణకు సంఘీభావం తెలిపారని మొన్న జరిగిన సుప్రీంకోర్టు తీర్పు అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో అందరికంటే ముందు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కు మద్దతు పలికారని ఆయన అన్నారు,రేపు ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే లక్ష డప్పులు- వేల గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేసి మాదిగ మాదిగ ఉపకులాల బీసీ ఎస్సీ ఎస్టీ ల ఐక్యత చాటుదామని అన్నారు. డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల నరసింహ మాట్లాడుతూ, మాల మాదిగలు అయినా మనం ఎవరి వాటాలు వాళ్ళం పంచుకొని అన్నదమ్ములుగా కలిసుందామని అన్నారు, ఫిబ్రవరి 7న జరిగే మహాప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రంలోని డప్పు కళాకారులందరూ పాల్గొని తమ దరువును మోగించాలని పిలుపునిచ్చారు,ఉద్యమకారుడు దుడ్డు రాహుల్ మాట్లాడుతూ, మాదిగలు చేస్తున్న ధర్మ యుద్ధానికి బీసీ సంఘాలు మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని, బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కు సారథ్యం వహిస్తున్న దరువు అంజన్న త్యాగం గొప్పదని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆనంద్ మాదిగ, మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ డప్పు రామస్వామి , ఎం జె ఫ్ రాష్ట్ర నాయకులు ముకెర్ల లాలయ్య మాదిగ, మేడ్చల్ జిల్లా ఎంజిఎఫ్ కన్వీనర్ తొండ వెంకట్ మాదిగ, తిరుపతన్న, బూరు రవి మాదిగ, రాస మల్ల యాదగిరి మాదిగ, మంచింటి అంజన్న మాదిగ, జర్నలిస్ట్ సాయిరాజ్, రజక సంఘం రాష్ట్ర నాయకురాలు అంజలి, బుడ్డోళ్ళ అశోక్,హేమంత్, బహదూర్ పల్లి అంజన్న, లింగప్రసాద్, ఎల్లయ్య మేకల సునీల్ మాదిగ, మేకల శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గాయత్రి కలశ శోభాయాత్ర



పొన్నూరు (జనం రిపోర్టర్ ):స్థానిక సాక్షి శ్రీ భావనారాయణ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో శనివారం శనివారం గాయత్రి పరివార్ పొన్నూరు శాఖ ఆధ్వర్యంలో 24 కుండముల గాయత్రి మహా యజ్ఞం ప్రారంభం సందర్భంగా పట్టణంలో పెద్ద ఎత్తున కలశ శోభాయాత్ర నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కలశాలను శిరస్సుపై ధరించి పట్టణంలో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవానికి ముందు బాగాన మహిళలు కోలాట ప్రదర్శన చేశారు. గాయత్రీ మాత కి జై....... జై జై గాయత్రి మాత..... అనే నినాదాలతో పట్టణం మార్మోగిపోయింది. గాయత్రి పరివార్ సంఘ సభ్యులు ర్యాలీని ముందుండి నడిపించారు. గ్రామోత్సవంలో గాయత్రీ మాతకు భక్తులు నారికేలములు సమర్పించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం 2004 దీపములతో దీప మహాయజ్ఞం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. రేపు అనగా ఆదివారం 24 కుండముల గాయత్రి మహా యజ్ఞం జరుగుతుందన్నారు. ఆదివారం ఉదయం తొలుత గోపూజ కార్యక్రమంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. 8 గంటల నుండి గాయత్రీ మహా యజ్ఞము సంస్కారాలు పూర్ణావతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులందరికీ తీర్థ ప్రసాద గోష్టి జరుగుతుందని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గాయత్రీ మాత అనుగ్రహాన్ని పొందాలని నిర్వాహకులు కోరారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం



రాజవొమ్మంగి,రంపచోడవరం,(జనం రిపోర్టర్ ):ఏజెన్సీలోని లింగ నిర్ధారణ డెలివరీ ముందు ఎవరైనా వైద్యాధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చెప్పిన చట్టపరంగా శిక్షారులవుతారని రంపచోడవరం సబ్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ కమిటీ చైర్మన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ వారి కార్యాలయ సమావేశపు హాల్లో లింగ నిర్ధారణ నిర్మూలన కమిటీ సభ్యులతో, ఎడియం హెచ్ఓతో ఎన్జీవోలతో సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రభుత్వ ఆసుపత్రులలో, ప్రైవేట్ ఆస్పత్రులలో గర్భిణీ స్త్రీలను లింగ నిర్ధారణ చేసి ఎవరికైనా తెలియ పరిచిన యెడల గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం (పిసి పిఎన్డిటీ) అవుతుందని ఆమె అన్నారు. ఈ చట్టం 1994 యాక్టివ్ ప్రకారం 1996 రూల్ రావడం జరిగిందని ఆమె అన్నారు కూతురు అంటే ఒక ఆణిముత్యం అని ఆమె అన్నారు ఏజెన్సీలోని బాల్య వివాహాలు నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని ఆమె అన్నారు పెళ్లి అయిన ప్రతి మహిళ పిల్లలు పుట్టిన వెంటనే మళ్లీ గర్భం దాల్చకుండా రెండు



సంవత్సరాల దాటిన తర్వాత గర్భం దాల్చే విధంగా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు ఏజెన్సీలోని ప్రతి పాఠశాలలో బాలికలకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో నిబంధన ప్రకారం సమావేశాలు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. ప్రతి మెడికల్ షాపులో ఏ మందులు అమ్ముతున్నది అదేవిధంగా లైసెన్సులు ఉన్నది లేనిది పరిశీలించి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఏజెన్సీలో బాలికలు టీనేజీ గర్భాలు దాల్చకుండా ఎక్కడికక్కడ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె అన్నారు. ప్రతి బాలిక చదువుపై దృష్టి పెట్టే విధంగా బాలికలకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ఏజెన్సీలోని ప్రతి గ్రామంలో వివిధ వ్యాధులపై అవగాహన కల్పించాలని ఆమె అన్నారు ఏజెన్సీలోని బాలికలకు డ్రాయింగ్ వేసే కార్యక్రమాన్ని ప్రతి స్కూల్లో నిర్వహించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం గురించి బడి బయట ఉన్న పిల్లల కూడా అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 18004253365 ఈ కార్యక్రమంలో లింగ నిర్ధారణ నిర్మూలన కమిటీ కన్వీనర్ జి. శిరీష, వైద్యాధికారులు మోమీనా, ఆదిలక్ష్మి, ఎంపీహెచ్ఓ పీటర్, హెల్త్ ఎడ్యుకేటర్ ఝాన్సీ,సబ్ ఇన్స్పెక్టర్ భూషణం,ఎన్జీవో సంగీత, ఎన్జీవో రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పునర్విభజన ప్రక్రియ శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.










– బాపట్ల (జనం రిపోర్టర్ ):ప్రభుత్వ పాఠశాలల పునః నిర్మాణం, పునర్విభజన ప్రక్రియలో భాగంగా బాపట్ల సూర్యలంక వెళ్లే మార్గంలోని సరస్వతి స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 543 మంది విద్యార్థులు నమోదు కాగా విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఆన్ లైన్ లో నిక్షిప్తం చేసిన విద్యార్థుల హాజరు, 13 తరగతి గదులలో విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఒక్కొక్క గదికి ఒక్కొక్క అధికారిని పంపించి హాజరు సరిగా ఉందా లేదా సరి పోల్చి ఫోటోలు తీయించారు. దాదాపు 45 నిమిషాలకుపైగా పాఠశాలలోనే ఉండి దస్త్రాలను పరిశీలించారు. ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న 22 మంది ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రతి త్రై మాసంలో 48 పిరియడ్ లు ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలనే నిబంధనలను విధిగా పాటించాలన్నారు. ప్రభుత్వ విధానాలను ఉల్లంఘించరాదని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు సిలబస్ పూర్తయిందా లేదా, స్లిప్ టెస్టులు తదితర పరీక్షల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యా బోధన సక్రమంగా అందుతుందా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని ఆయన పలు సూచనలు చేశారు. విద్యార్థుల గైర్హాజర్ పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిక్కచ్చిగా విద్యార్థుల హాజరు ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలంటే అధిక పోషకాలున్న బలవర్ధకమైన ఆహారం అందించాలని సూచించారు. అదే ప్రాంగణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధ్యాహ్న భోజనం వడ్డింపును పరిశీలించారు. విద్యా బోధనపై ఆరా తీశారు. తరగతి గదుల ఆరుబయట భోజనం చేస్తున్న విద్యార్థినీలతో కలెక్టర్ మాట్లాడారు. మధ్యాహ్న భోజనం వడ్డింపు, అన్నం, కూరలు రుచిగా ఉన్నాయా లేదా అంటూ విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఈవో పురుషోత్తం, ఆర్డీఓ పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ సలీమా, తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందజేయాలి బిజెపి మండల అధ్యక్షులు కొప్పుల మహేష్.



జూలపల్లి, (జనం రిపోర్టర్ ): అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వపథకాలు అందేల చూడాలని బీజేపీ మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ అన్నారు. జూలపల్లి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయినా ఎ న్నికల సమయంలో ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదన్నారు మహాలక్ష్మి పథకం పింఛన్ ల పెంపు కల్యాణ లక్ష్మి తులం బంగారం విద్యార్థినులకు బండ్లు రేషన్ కార్డులు నివాస గృహములు రైతు బంధు రైతు రుణమాఫీ భూమి లేని కౌలు రైతులకు పదిహేను వేలు రైతు కూలీలకు పన్నెండు వేలు వంటి పథకాలు పార్టీలకు అతీత%శీ%గా నిరుపేద కుటుంబాలకు పూర్తి స్థాయిలో అందించాలని తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుడిపాటి సంతోష్ రెడ్డి, కంకణాల జ్యోతిబాస్, తానె అశోక్ ,నాడెం రాజన్న, బుసారపు రవీందర్, బొజ్జ సంపత్,గుమ్మడి శంకరయ్య , పెద్దోళ్ళ ఐలయ్య ,మల్లెత్తుల ఆంజనేయులు ,సంకె%శీ%ర్ల నర్సయ్య ,లక్కకుల రమేష్, తీగల అశోక్, నల్ల గంగారెడ్డి, బడుగు శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు బండారి శ్రీకాంత్, చీమల రాజు, పొట్టల అశోక్, మెండే శ్రీకాంత్,నగునూరి సురేష్, అమరగాని సాగర్, గుంటి అశోక్ ,పెసరు మల్లేశం, నర్సింహా చారి, రాజు ,వినయ్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

వెల్గటూర్.మండలం (జనం రిపోర్టర్ ): తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ కాలువ సుజాత శంకర్ దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని ఎండపల్లి మండలం సూరారం గ్రామంలో తోడు నీడ లేని నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన తాటిపల్లి రమ కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగింది రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘ అధ్యక్షులు సముద్రాల రమేష్ ఆర్థిక సాయం అందజేశారు నిరుపేద కుటుంబానికి ప్రభుత్వపరంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు

## ముదిరాజ్ ప్రజా చైతన్య బస్ యాత్ర బస్సు యాత్రలో భాగంగా 7వ రోజు



పటాన్చెరు నియోజకవర్గం(జనం రిపోర్టర్ ):స్థానిక ముదిరాజ్ కుల పెద్దలు, స్థానిక నాయకులు స్వాగతం పలుకుతూ నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ నాయకులు భారీగా తరలి వచ్చి యాత్ర సభ్యులకు సంఘీభావం తెలిపారు..డా.శివ ముదిరాజ్ గారి నేతృత్వంలో చేస్తున్న బస్ యాత్రను బృందాన్ని ఆదర్శంగా తీసుకోవాలని యువకులనుద్దేశించి మాట్లాడారు.ముదిరాజుల యొక్క ప్రధాన డిమాండ్లు అయినటు వంటి బి సి -డి నుండి. బీసీ- ఏ .లోకి రాకపోవడం వల్ల ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నష్టాలను , సామాజిక



వెనకబాటు తనం , రాజకీయ వెనకబాటు తనం గూర్చి చెప్తూ వాటి రూపుమాపాలనే ఉద్దేశ్యంతో యాత్ర చేస్తున్నామని దానికి యువ ముదిరాజుల తోడ్పాటు ఎంతో కీలకమన్నారు.తర్వాత రాష్ట్ర ప్రభుత్వంను ఉద్దేశించి పండగ సాయన్న జయంతి వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వేదిక నుండీ కోరడం జరిగింది..ముదిరాజ్ సంఘం పెద్దలు ముదిరాజ్ సంఘం యువ నాయకులు పాల్గొనడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సంగారెడ్డి జిల్లా జలగరి ఎట్టయ్య ముదిరాజ్ కుమార్ ముదిరాజ్ జిన్నారం మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ బాలు గారి నరసింహా ముదిరాజ్ సత్యనారాయణ ముదిరాజ్ రవికుమార్ ముదిరాజ్ మాణిక్యరావు ముదిరాజ్ మహేష్ ముదిరాజ్ గ్యారాల శ్రీనివాస్ ముదిరాజ్ లక్ష్మి. జ్యోతి. పటాన్చెరు వివిధ మండలాల నుండి వచ్చిన ముదిరాజ్ సంఘం సభ్యులు ఈ కార్యక్రమానికి విజయవంతం చేయడం జరిగింది

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ



రాజవొమ్మంగి,రంపచోడవరం, (జనం రిపోర్టర్ )::ఏజెన్సీలోని 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటర్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ పేర్కొన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమై అంబేద్కర్ సెంటర్లో మానవహారం అనంతరం లెనోవా ఇంజనీరింగ్ ప్రాంగణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ముఖ్య అతిథులుగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ ముందుగా ర్యాలీలో పాల్గొని సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ 53 రంపచోడవరం ఎస్టి నియోజకవర్గ పరిధిలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు రాబోయే ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటర్ కార్డులకు ఆన్లైన్లో గాని, మాన్యువల్ లో గాని దరఖాస్తులు అందజేయాలని ఆమె అన్నారు. ఓటు హక్కు చట్టం 1950 సంవత్సరం జనవరి 25న ఏర్పాటు అయిందని ఆమె అన్నారు. ఓటు హక్కు అనేది మన హక్కని ఈ ఓటు హక్కు ద్వారా మనకు నచ్చిన అభ్యర్థులకు ఓటు వేసి మంచి అభ్యర్థిని ఎన్నుకునే హక్కు రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి ఉందని ఆమె అన్నారు. 15వ నేషనల్ ఓటర్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని ఆమె తెలిపారు. రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి 18 సంవత్సరాలు నిండిన వెంటనే ఓటర్ కార్డుకు అప్లై చేసుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కు వచ్చినప్పుడు కుల మతాలకు అతీతంగా మీకు నచ్చిన అభ్యర్థికి ఎందుకో వచ్చాని ఆయన అన్నారు. అదేవిధంగా ఓటుహక్కు మన జన్మ హక్కు అనే నినాదంతో వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో, వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది అదేవిధంగా రంగోలి పోటీలలో మొదటి ప్రైజ్ రెండో ప్రైజ్ మూడో ప్రైజ్ కింద ఎంపికైన వారికి సర్టిఫికెట్లు మెమొంటోళ్లు, కొత్తగా ఓటర్ కార్డులు దరఖాస్తు చేసుకున్న ఇద్దరికీ ఓటర్ కార్డులు పంపిణీ అదేవిధంగా సీనియర్ సిటిజెన్లకు వికలాంగులకు సన్మానము జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని పూలదండలతో సాలువాలు కప్పి సబ్ కలెక్టర్ వారి చేతుల మీదుగా, డి.ఎస్.పి వారి చేతుల మీదుగా అదేవిధంగా వివిధ పాఠశాలలకు సంబంధించిన ఓటర్ దినోత్సవం సందర్భంగా బాగా ప్రసంగించిన నలుగు విద్యార్థులకు సర్టిఫికెట్లు అదేవిధంగా బాగా పనిచేసిన బూత్ స్థాయి అధికారులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యస్ . శ్రీనివాసరావు దొర,సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, డిప్యూటీ తాసిల్దారులు ఎన్ వివి సత్యనారాయణ, జిలాని వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పంచాయతీ కార్యదర్శులు సుధా ప్రకాష్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం.... ప్రతి ఓటరు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి....

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 25. ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధమని, కుల మత వర్గ భేదం అనేది లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి, ఓటు హక్కు కల్పించేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఎంతో ఉందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో సమావేశం నిర్వహించి, ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించు కొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి సమతా సైనిక దళ్ సభ్యులు చీమల ఆనంద్, చీదురు వసంతరావు, మాధర వేణి మధు, దుర్గం వెంకట నరసయ్య తదితరులు, పాల్గొన్నారు.

## దైవం పట్ల భయము భక్తి కలిగి ఉండాలి

రేపల్లె (జనం రిపోర్టర్ ):ప్రజలు దైవం పట్ల భయము భక్తి కలిగి ఉండాలని తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని ఉప్పాడి గ్రామంలో జనవరి పండగ ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ఏఈఎల్సి చర్చి ఆర్సియం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి . గ్రామంలో బంధువులతోనూ స్నేహితులతోనూ గృహాలు కళకళలాడాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ అంటే బంధువులు కుటుంబ సభ్యులు స్నేహితులతో ఆనందంగా గడుపుతూ చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని తెలియజేశారు ఎన్నడు చర్చిలకు వెళ్ళని వారు కూడా పర్వదినం రోజు తప్పనిసరిగా చర్చికి వెళ్లి ప్రార్థనలో పాల్గొనటం ఆనందదాయకం అన్నారు ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ ను ఆర్ సి ఎం చర్చి లో దుశ్యాలువా పూలమాలతో ఘనంగా సత్కరి ంచారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామర్ల రాజారావు నాయకులు కంచర్ల సర్జన్ రావు శ్యామ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా చర్చి ఫాదర్ మాట్లాడుతూ దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి శాసనసభ్యులు శ్రావణ్ కుమార్ కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో నిర్మించడం జరిగిందని వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

## మృతుని కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సహాయం అందజేత -పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్



జూలపల్లి, (జనం రిపోర్టర్ ): జూలపల్లి మండల కేంద్రానికి చెందిన మోదుంపల్లి లింగయ్య అనారోగ్య కారణాల చేత ఇటీవలే మరణించగా విషయం తెలుసుకున్న రఘువీర్ సింగ్ స్థానిక నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, వారికి భవిష్యత్తులో అండగా ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల నాయకులు లోక రవీందర్ రెడ్డి గారు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పొలగాని సతీష్ నాయకులు మెండ మల్లేశం మల్లెత్తుల కనకయ్య, బండి రాజిరెడ్డి, డైరెక్టర్ మల్లేశం, మేర శ్రీను, ఇలియాస్ అంకూస్ మహమ్మద్, తాజోద్దీన్, వంగపల్లి వెంకటరమణ, సిలువేరి మహేష్, అబ్బుమియా, ఆసిఫ్ దళిత సామాజిక వర్గ కుల సంఘ నాయకులు మోదుంపల్లి భూమయ్య, మానుమండ్ల సంపత్, లింగయ్య, సాగర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఆహార బద్రత(రేషన్) కార్డులు,

### ఇందిరమ్మ ఇళ్ళు, ఆత్మీయ బరోస పథకాలకు ఆదివారము శ్రీకారమ చుట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): రాష్ట్ర ప్రభుత్వం శనివారంప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు .ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫ్లెక్సి, సౌండ్ సిస్టం, మైకు వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల




అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు సుదీర్,లింగ్యా నాయక్ , ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకేర్ ప్రసాద్ , డి ఆర్ డి ఎ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ఓటరు దినోత్సవం.




వెల్గటూర్,(జనం రిపోర్టర్ ):జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి మోడల్ స్కూల్లో శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా పోస్టర్ ప్రజెంటేషన్,ఓటర్ల అవగాహన నిమిత్తం ర్యాలీ మొక్కలు నాటినట్లు ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ తెలిపారు.ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ సందీప్, సోషల్ టీచర్స్ మునిందర్, ప్రేమ లతా, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుని మృతి.



వెల్గటూర్,(జనం రిపోర్టర్ ):జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎండపల్లి కి చెందిన సూర ఉదయ్ కిరణ్ 24 అనునతడు ఈ నెల 21న తనయొక్క స్నేహితుడు కనుకుట్ల రవితేజ తో కలిసి బైక్ పైన కొండాపూర్ కు వెళ్తూ బైక్ అదుపుతప్పి కింద పడడంతో రక్త గాయాలు కాగా కరీంనగర్ లక్ష్మీ నరసింహ హాస్పి టల్ లో అడ్మిట్ చేశారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతిచెందినట్లు మృతునితండ్రి సూర కుమారస్వామి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదుచేసిదర్యా ప్తు చేపట్టినట్లు వెల్గటూర్ ఎస్ ఐ ఉమాసాగర్ తెలిపారు.

## ఓటు పై అవగాహన కార్యక్రమం



రేపల్లె (జనం రిపోర్టర్ ):జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రము లోఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులతో ఓటు హక్కు ఎలా వినియేగించుకో వాలి అని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హ్యూమన్ రైట్ స్టేట్ కౌన్సిలర్ హ్యూమన్ రైట్ విలేకరి మోపిదేవి ఓంకార్ ప్రసంగిస్తూ భావిభారత నిర్మాణంలో ఓటర్లదే నిర్ణయాత్మక పాత్ర అని ప్రజాస్వామ్యలో ప్రజలకు ఇచ్చిన బలమైన ఆయుధం ఓటు అని ఆ ఓటును మంచి నాయకులను పాలకులుగా నిలబెట్టేందుకు వినియోగిద్దాం అనియువతకు రాజకియాలు ఉపాధి కల్పన గణాత్మక మార్పులకు యువత భాగస్వామి కావాలనిరాజకీయ పార్టీలకు కనువిప్పు కలిగించేలానేటి యువత ప్రతి ఒక్కరిని ఎడ్యుకేట్ చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు ప్రసాద్ సైన్స్ ఉపాధ్యాయులు రామకృష్ణ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఓటు ఏ విధంగా వేయాలి ఓటు వేసే క్రమంలో ఎవరెవరు ఏ విధంగా స్పందిస్తారు అనే విషయాన్ని క్షుణ్ణంగా తెలియజేశారు.

## పట్టణంలో వైఎస్ఆర్సిపి కార్యాలయాన్ని పరిశీలించిన ఇంచార్జ్ డాక్టర్ గణేష్

రేపల్లె (జనం రిపోర్టర్ ):పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ ఈఊరి గణేష్ తెలియజేశారు. శనివారం పట్టణంలోని అరవపల్లి రోడ్డులో నూతనంగా ఓ గృహాన్ని తీసుకొని దాన్ని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంగా రంగులు వేసి యుద్ధం చేస్తున్నారు ఈ సందర్భంగా ఆ పార్టీ కార్యకర్తలు నాయకులతో డాక్టర్ గణేష్ సమావేశమై కార్యాలయానికి ఎటువంటి అవసరాలు ఉన్న తనకు తెలియజేయాలని అన్నారు నియోజకవర్గంలోని కార్యకర్తలందరును కలుపుకొని పార్టీ అభివృద్ధికి సైనికుల పనిచేసి రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ వైసీపీ నాయకులు చెమట బాలాజీ కృష్ణారెడ్డి చదలవాడ శ్రీనివాసరావు అబ్దుల్ కుదూస్ లియోక భాష చిత్రాలు ఓబేదు. నీలా నాంచారయ్య వైసీపీ నాయకులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):పట్టణంలోని స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నేడు జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఎలక్షన్ విధానం పై అవగాహన కల్పించడానికి మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి




మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థి ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మరియు విధిగా ఎలక్షన్లో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, డైరెక్టర్ పంతగాని అనిల్ కుమార్, వెంగల హరిప్రసాద్, అధ్యాపకులు జగన్, రాజేశం, సతీష్, కృపాకర్, అనూష, మౌనిక, రేఖ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థిని కొట్టిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి -ఎస్ఎఫ్ఐ, సిఐటియు




(జనం రిపోర్టర్ ):విద్యార్థిని కొట్టిన టీచర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం కిరణ్ డిమాండ్ చేశారు స్థానిక వెంకటకృష్ణ పురం లోని సిద్ధార్థ పబ్లిక్ స్కూల్లో ఐదో తరగతి విద్యార్థిని ఒకటి ఇచ్చారు హోమ్ వర్క్ చేయలేదని సాకుతో విసక్షణారహితంగా దాడి చేశారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించి స్కూల్ టీచర్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం అర్హత లేని స్కూల్స్ టీచర్ని పెట్టడం వల్లే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని బీఈడీ లేని టీచర్ పాటలు ఎలా చెప్తారని నాయకులు ప్రశ్నించారు గతంలో అనేకసార్లు విద్యార్థులను కొట్టారనే విషయాన్ని స్కూలు వద్ద పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు కొట్టిన విద్యార్థిని ఇంటికి వెళ్లి పరామర్శించారు స్కూలు వద్దకు వచ్చిన ఎంఈఓ ని కలిసిన సిఐటియు ఎస్ఎఫ్ఐ నాయకులు విచారణ సమగ్రంగా జరపాలని విద్యార్థికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ప్రైవేట్ పాఠశాలలో అర్హత లేని టీచర్ల వల్లే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని విద్యాశాఖ అధికారులు వీటిపై దృష్టి సారించి విద్యార్థి చట్టాన్ని ప్రతిష్టంగా పాఠశాలల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు విద్యార్థిపై విచక్షణారహితంగా కొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు పసిపిల్లలను దగ్గరికి తీసుకొని పాటాలు చెప్పాల్సిన టీచర్స్ ప్రాణాలకు పోయేటట్టు కొట్టటమేంట్ అని ప్రశ్నించారు ఈ విద్యార్థితోపాటు మరో విద్యార్థిపై దాడికి



పాల్పడినట్టు తెలుసుకుందామని ఇది మొదటిసారి కాదని ఇలా పలుమార్లు జరగడంతో తల్లిదండ్రులు వారి తాతగారు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చారని పాఠశాల యాజమాన్యం టీచర్ ఆ విద్యార్థికి ఏమన్నా అయితే ఎవరా నష్టాన్ని పోడుస్తారని ప్రశ్నించారు విద్యార్థి పట్ల అమానుషంగా ప్రవర్తించిన టీచర్ని వెంటనే పాఠశాల నుంచి తీసివేయాలని అధికారులు సమగ్ర విచారణ జరిపించి స్కూలు గుర్తింపున అవసరమైతే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సహకార దర్శి కే యశ్వంత్ సిఐటియు నాయకులు రాజా రమేష్ పాల్గొన్నారు

## 87వ వార్షికోత్సవం. బైబిల్ మిషన్ మహోత్సవములు....





పెదకాకాని (జనం రిపోర్టర్ ):నాగార్జున యూనివర్సిటీ ఎదుట కాజ గ్రామం గుంటూరు జిల్లా ఈ బైబిల్ మిషన్ మహాసభలను ఏర్పాటు చేయడం జరిగింది. 2025 సంవత్సరం జనవరి 26 ,27, 28, 29 తేదీలలో ఈ సభలు ఏర్పాటు దైవ వాక్య వర్తమాన వేళలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు దూర ప్రాంతం నుండి భక్తులకు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగింది దైవ ఆశీర్వాదములు దారాలముగా అందుకొని మహిమ మేఘములో ప్రభువుని ఎదుర్కొనుటకు రండి అని రెవరెండ్. జె శామ్యూల్ కిరణ్(ప్రెసిడెంట్ బైబిల్ మిషన్) అని తెలియజేశారు.రెవరెండ్ .%ూ%. జాన్ దేవదాస్, రెవరెండ్ .కే. ప్రశాంత్ కుమార్, రెవరెండ్ .డి .సుధాకర్, రెవరెండ్. జే. ఆగమనరావు,రెవరెండ్.ఎం .సంజీవరావు తదితరులు ఈ సమావేశాలకు పాల్గొని ప్రసంగించెదరు గవర్నర్ రింగ్ బాడీ సభ్యులు బైబిల్ మిషన్ గుంటూరు

## ప్రజాస్వామ్యానికి వెలుగు ఓటు




పెదకాకాని (జనం రిపోర్టర్ ):అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తమ ఓటు హక్కును పొందాలని కవి సామాజికవేత్త పాతినేని తులసి మోహన్ శనివారం నాడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తాతినేని తులసి మోహన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో విలువైనది ఓటు అన్న విషయం అందరు గుర్తించాలని తాను ఓటు హక్కు ఓటు విలువపై అనేక కవితలు నినాదాలు రాసి మేధావుల ప్రశంసలు ఎన్నో పొందానన్నారు ఓటరు చైతన్యవంతంగా ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే ఈ సువిశాల భారత దేశంలో ప్రజాస్వామ్యం ద్వేదిపమానంగా వెలుగొంది తోందన్నారు.

## రాజ్యంగా పరిషత్ చైర్మన్ ను గౌరవించాలి ఏబీవీపీ సీనియర్ నాయకులు వినోద్



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):ప్రతి సంవత్సరం భారత గణతంత్ర దినోత్సవం జనవరి 26 తేదీ న జరుపుకునే జెండా వందనం రోజు భారత రాజ్యంగా నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ తో పాటు భారత రాజ్యాంగ పరిషత్ చైర్మన్ డా. బాబు రాజేంద్ర ప్రసాద్ ( భారత తొలి రాష్ట్రపతి)గారిని, హక్కుల కమిటీ చైర్మన్ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారిని కూడా గౌరవించాలని , ఏబీవీపీ సీనియర్ నాయకులు వినోద్ అన్నారు. గురువారం ఆయన అమరచింతలో మాట మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయం లతో పాటు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల కార్యాలయాలలో జెండా ఎగురవేసేముందు పూజ కార్యక్రమం లో భాగంగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఫోటో తో పాటు భారత రాజ్యాంగ పరిషత్ చైర్మన్ డా " బాబు రాజేంద్ర ప్రసాద్, రాజ్యంగా పరిషత్ హక్కుల కమిటీ చైర్మన్ సర్దారు వల్లభాయ్ పటేల్ ఫోటో లను కూడా ఉంచాలని డిమాండ్ చేశారు. ఇందుకు అనుగుణంగా రిపబ్లిక్ డే సమీపిస్తున్న సందర్భంలో జాతీయజెండాలను ,జాతీయ నాయకుల చిత్ర పటాలు అమ్మే వ్యాపారులు డా "బాబు రాజేంద్ర ప్రసాద్, సర్దారు వల్లభాయ్ పటేల్ ఫోటోలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంకయ్య స్వామి గుడి నిర్వాహకుల సహకారంతో నిరుపేదలకు భోజనం పంపిణీ శ్రీ



పొదిలి (జనం రిపోర్టర్ ):దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివాహాది శుభ కార్యాలయాలలో మిగిలిన భోజనాన్ని మేము సైతం అనే కార్యక్రమంలో భాగంగా భోజనం సేకరించి నిరుపేదలకు మరియు దివ్యాంగులకు పంపిణీ చేస్తూ వస్తున్నారు ఈ కార్యక్రమాన్ని చూసి పొదిలి కి చెందిన శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు భోజనం మిగిల్తేనే కాదు ప్రతి శనివారం మా గుడి తరపున నిరుపేదలకు భోజనం అందజేస్తామని చెప్పడం జరిగింది ఈరోజు శనివారం ఎప్పటిలాగానే శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి భోజనం అందజేయడం జరిగింది భోజనాన్ని భద్రపరిచి పొదిలి కాలేజీ రోడ్డులోని ఒక ఏరియాలో నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ భోజనం అందుకున్న నిరుపేదలు భోజనం అందించిన గుడి నిర్వాహకులను నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధా, శ్రీను, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణ్ రావును గెలిపిద్దాం



పెదకాకాని (జనం రిపోర్టర్ ):పిడిఎఫ్ బలపరిచిన కేఎస్. లక్ష్మణరావుని. గెలిపించుకుందాం ప్రజాశక్తి - పెదకాకాని ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ మరియు వివిధ ప్రజా సంఘాలు బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావుని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కళాధర్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన పెదకాకానిలోని సుందరయ్య కాలనీలో పలు




సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ తరపు కార్యకర్తలకి లబ్ది చేస్తున్నారని అధికారంలో ఉన్న లేకపోయినా ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపక పెన్షనర్లు నిరుద్యోగ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల




సమస్యలపై పోరాడి వారి సమస్యలను పరిష్కరించిన వ్యక్తి కె ఎస్ లక్ష్మణరావుని అన్నారు. పొన్నూరు నియోజకవర్గం సిఐటియు కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ అధికార ధన బలానికి లొంగకుండా ప్రజాబలం ఉన్న ఎమ్మెల్సీ లక్ష్మణరావుని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎన్నికల సరళి ఎలా ఉంటుందో కార్యక్రమంలో పాల్గొన్న పలు సంఘాలకు వివరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రంగారావు బాజీ బాబు గంగాధర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహబంధం తీయని జ్ఞా పకం



రేపల్లె (జనం రిపోర్టర్ ):స్నేహబంధం తీయని జ్ఞాపకమని అది ఎన్నటికీ మరిచిపోరాదని తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం శ్రావణ్ కుమార్ తన స్వగ్రామైన రేపల్లె మండలం ఉప్పూడి గ్రామానికి వచ్చిన సందర్భంగా తన స్నేహితులతో కలిసి కొంతసేపు గతంలో జరిగిన సంఘటనలను గుర్తుచేసుకొని ఆనందించారు. పట్టణంలో ఉన్న స్నేహితులదు బంధువులను కలిసి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకొని వారితో కొంతసేపు కాలక్షేపం చేశారు ఈ కార్యక్రమంలో షేక్ సుభాని పెద్దపల్లి జాన్ హానొక్. గోవా తోటి సుందరం. పోలూరు పాత స్నేహితులు కలిసి శ్రవణ్ కుమార్ ను అభినందించారు

## హెూము నిర్వహించిన ఎక్సైజ్ సీఐ శ్రీరాం ప్రసాద్



రేపల్లె (జనం రిపోర్టర్ ):నగరం శ్రీగిరిపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నగరం ప్రొఫెషనల్ ఎక్సైజ్ సీఐ శ్రీరామ్ ప్రసాద్ సుదర్శన హెూమం నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర ప్రాంతంలో చక్కని గ్రామీణ వాతావరణంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూజా కార్యక్రమంలో పాల్గొనడం ఆ భగవంతుడు కల్పించిన ఆశీస్సులుగా భావిస్తున్నాను అన్నారు. ప్రతి శనివారం ఇన్ని వందల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం కమిటీ సభ్యులను అభినందించదగ్గ విషయం అన్నారు. ఇక్కడ భక్తులకి అన్ని వసతులు సమకూర్చటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆలయ కమిటీ సభ్యులు శ్రీరామ్ ప్రసాద్ ను ద ఘనంగా సత్కరించారు...

## యర్రవరంలో పశు ఆరోగ్య శిబిరం



ఏలేశ్వరం,(జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఏలేశ్వరం మడలం యర్రవరం గ్రామంలో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాయకులు నీరుకొండ సత్యనారాయణ బస్వా ప్రసాద్,మైరాల కనకారావులు హాజరయ్యారు . ఈ సందర్భంగా బస్సు వైద్యాధికారి డాక్టర్ మజ్జుష మాట్లాడుతూఈ పశు ఆరోగ్య శిబిరంలో 200 మేకలకు నట్టాల నివారణ మందులు,15 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స 8 పశువులకు చూడి పరీక్షలు,15 అనారోగ్య పశు వులకు వైద్యం. లెగ దూడలకు పెద్ద పశువులకు నట్టల మందులు పంపిణీ చేపట్టారు.పశు వైద్యాధికారి డాక్టర్ మంజూష వెటర్నరీ అసిస్టెంట్ పద్మలత వంశీ అనిత సురేష్ పలువురు రైతులు పాల్గొన్నారు

# ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి



రేపల్లె (జనం రిపోర్టర్ ):రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా నిజాయితీగా ప్రతి ఒక్కరు ఓటు వేసి తమ నాయకుడిని ఎన్నుకోవాలని తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు అన్నారు. శనివారం15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భముగా శ్రీయుత ఈ ఆర్ ఒ రెవెన్యూ డివిజనల్ అధికారి వారి ఆదేశముల మేరకు శ్రీ మహితా జూనియర్ కాలేజ్ రేపల్లె నుండి శ్రీ రాజ్యలక్ష్మి థియేటర్ వరకు ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీయుత తహాశీల్దారు యం.శ్రీనివాసరావు గ, శ్రీయుత మున్సిపల్ కమీషనర్ కే.సాంబశివరావు , రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి రాంబాబు , బూత్ లెవల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు...

# విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం వలన ప్రాణాపాయం





నార్పల(జనం రిపోర్టర్ ):మండలంలో గల వెంకటాంపల్లి గ్రామంలో నిన్నటి రోజున మీడియాలో ప్రచురితమైన రైతు ఆత్మహత్య శరణ్యమనే కథనానికి సగటు రైతైన కొరకూటి వెంకటేశ్వర నాయుడు మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుంటే తాను పంటలు ఎలా పండించుకుంటాను అనేదానికి బదులు చెబుతూ విద్యుత్ కనెక్షన్ ఇస్తే రాబోవు రోజుల్లో ఇంటి నిర్మాణానికి విద్యుత్ తీగలు అడ్డు వస్తాయని, నిజానికి శ్రీనివాసులు నాయుడు అనే రైతుకు సెంటు భూమి కూడా లేదని, లేని భూమికి విద్యుత్ కనెక్షన్ ఎందుకని ప్రశ్నించారు. ఎన్ ఓ సి లు తహసీల్దార్ రెండుసార్లు తిరస్కరించిందని తెలిపారు. సగటు రైతు బోరుని ఉపయోగించుకుంటే తమ పొలంలోని బోర్ లో నీరు లేక భూగర్భ జలాలు అడుగంటిపోతాయని తెలిపారు. ఒకవేళ అధికారులు విద్యుత్ కనెక్షన్ ని ఇస్తే తాము చట్టపరమైన చర్యలకు దిగుతామని మీడియాకు తెలిపారు. మరొక రైతు మీడియా తో మాట్లాడుతూ అరటి పంట విద్యుత్ తీగల షార్ట్ సర్క్యూట్ వలన గతంలో చాలా నష్టపోయానని ఇప్పటికీ ఆర్థికంగా తేరుకోలేదని, దయచేసి అధికారులు మా బాధను అర్థం చేసుకొని విద్యుత్ కనెక్షన్ ని ఇవ్వకూడదని తెలిపారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం ఏలేశ్వరం కోనేటి బడిలో జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన సదస్సు




ఏలేశ్వరం, (జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం నగర పంచాయతీలోని స్థానిక కోనేటి బడి ఆవరణలో, జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి మండల రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ కుసరాజు, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకుల సమక్షంలో విద్యార్థినిలతో అవగాహన సదస్సు చేపట్టారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలని, ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పోన్నాల, ప్రధానోపాధ్యాయులు గణపతి పాఠశాల అధ్యాపకులు వీఆర్వోలు,కిషోర్, రమణ, శ్రీనివాస్, అనిల్ ,వరలక్ష్మి ,రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# అలమండ చలమయ్య ను పరామర్శించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా



ఏలేశ్వరం,(జనం రిపోర్టర్ ):ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం నగర పంచాయతీ లో ఇటీవల అనారోగ్యానికి గురై ఆపరేషన్ చేయించుకున్న ఏలేశ్వరం నగర పంచాయితీ కౌన్సెలర్ అలమండ చలమయ్య ని ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సీనియర్ రాజకీయ నాయకులు అలమండ చలమయ్య అనారోగ్యానికి గురై కోలుకోవడం సంతోషంగా ఉందని, ఏలేశ్వరం ప్రజలకు మరియు పార్టీకి ఎంతో అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో, చైర్మన్ అలమండ సత్యవతి, ఏలేశ్వరం మండల ప్రెసిడెంట్ గొల్లపల్లి బుజ్జి, జ్యోతుల పెదబాబులతో పాటు నగర పంచాయతీ కౌన్సిలర్లు గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి, మరియు మండల ఎన్డీయే కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాపర్టీ నేరాల నియంత్రణ కు ప్రత్యేక దృష్టి సారించాలి....

## ఇన్వెస్టిగేషన్ పూర్తి ఆధారాలతో పారదర్శకతతో చేసి నేరస్తులకు శిక్ష పడే విధంగా పనిచేయాలి...

## ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సి.సి కెమెరాల ఏర్పాటు కృషి చేయాలి....

## :పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్.....




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 25. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి , మంచిర్యాల జోన్ పరిధిలోని డిసిపి ,ఎసిపి , సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో ఆన్లైన్ జూమ్ మీటింగ్ ద్వారా వినియోగదారు ఇంటర్ఫేస్ కేసులు, గ్రేవ్ వినియోగదారు ఇంటర్ఫేస్ లాంగ్ పెండింగ్లో కేసుల పరిష్కారం,ఎస్ సి, ఎస్ టి వినియోగదారు ఇంటర్ఫేస్ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు,లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ. కేసుల పరిష్కారం,మహాసుఖకర ఔషధాలు మానసిక మాస్కింగ్ పదార్థాలు అవి వినియోగంలో తీవ్రత కారణంగా నియంత్రితమవుతాయి. యాక్ట్ కేసుల, పెండింగ్ కేసులపై రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ సమీక్షా నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ..... పోలీస్ స్టేషన్ ల వారిగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలి దాని గురించి డిసిపి, ఎసిపి , సిఐ ల స్థాయిలో రివ్యూ చేసి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో




ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని తెలిపారు.నమోదైన కేసులకు సంబంధించినటువంటి పెండింగ్ లో ఉన్న ఆర్ ఎఫ్ ఎస్ ఎల్, ఎఫ్ ఎస్ ఎల్, పి ఎంఎ, డిఎన్ఏ, మెడికల్ సర్టిఫికెట్స్ ఎస్సీ ఎస్టీ కేసులలో క్యాస్ట్ సర్టిఫికెట్స్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వచ్చేలాగా చూడాలన్నారు. ప్రాపర్టీ కేసులలో ప్రివెంట్ యాక్షన్ తీసుకోవాలి. పాత నేరస్థులపై నిఘా ఉంచి జైలు నుండి రిలీజ్ అయ్యే వారి కదలికల పై పర్యవేక్షణ ఉండాలి, కమిషనరేట్ పరిధిలో జరిగిన నేరాల మాదిరిగా ఒకేలా పక్క జిల్లాలో జరిగినవా లేదా అని తెలుసుకోవాలి, నిందితులను పట్టుకొన్నారా అనే వివరాలు తెలుసుకోవాలి. ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకోవాలి రికవరీ శాతాన్ని పెంచాలి, ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని, సూచించారు. నేరాల నియంత్రణకు విసిబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి,సిసి కెమెరాల ప్రాముఖ్యత, ఉపయోగం పై ప్రజలకు అవగాహనా కల్పించి కెమెరాల ఏర్పాటు కు కృషి చేయాలి.అసహజ మరణాలు, మిస్సింగ్ కేసుల గురించి డి సి పి, ఎసిపి , సిఐ ల స్థాయిలో ప్రత్యేకంగా రివ్యూ చేయాలి. మహిళలు, బాలికలు మిస్సింగ్ పై ప్రత్యేక నిఘా పెట్టి త్వరితగతిన కేసులు పరిష్కరించాలని, ఎవరైనా తప్పి పోయినట్లు ఫిర్యాదు అందినచో ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేసి తప్పి పోయిన వ్యక్తి యొక్క వివరాలతో కూడిన ఫోటో అన్ని పోలీస్ స్టేషన్ల కు పంపించి, సంబంధిత వెబ్ సైట్ లో పొందు పరచాలని ఆదేశించారు. అదే విధంగా అసహజ మరణాలు దర్యాప్తు చేయునపుడు మృతుని మరణానికి గల కారణాలను లోతుగా పరిశోధించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తగు విధంగా పరిష్కరించాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలి. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి ప్రతి సబ్ డివిజన్, ప్రధాన పట్టణ పోలీస్ స్టేషన్ లలో తప్పనిసరిగా డ్రోన్ ఉండాలి, డ్రోన్ సహాయంతో పెట్రోలింగ్ నిర్వహించాలి. పోలీస్ డ్రోన్ పెట్రోలింగ్ ద్వారా ప్రజల రక్షణ, అసాంఘిక కార్యకలాపాలకు నియంత్రణకు ఏరియల్ నిఘా కూడా జరుగుతుంది అని ప్రజలకు భరోసా కల్పించాలి. బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 247 గస్తీ నిర్వహిస్తూ, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించి , ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలని, ప్రజావాణి, సీసీసీ ద్వారా వచ్చిన పిటిషన్ లు త్వరితగతిన విచారణ జరిపి చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి, దానికి సంబందించిన రిప్లై లను పంపించాలి. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా, వైట్ కాలర్ నేరాలను, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాల అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, కేసులు నమోదు చేయాలని సిపి అధికారులకు సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ క్యూ ఆర్ పనితీరు ఫీడ్ బ్యాక్ కోసం ఏర్పాటు చేసిన క్యూ ఆర్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్స్ ను ఏర్పాటు చేసిన ప్రజలకు అవగాహనా కల్పించాలి. గతం సంవత్సరం కంటే ట్రాఫిక్, ఎన్ఫోర్స్మెంట్ శాతం పెరగాలి, నేరాల శాతం తగ్గాలి. పెండింగ్ ట్రయల్ గ్రేవ్ కేసులలో వాదనల సమయం లో తప్పనిసరిగా గౌరవ కోర్ట్ కు హాజరై పబ్లిక్ ప్రాసిక్యూటర్ తో మాట్లాడి నిందితులకు తప్పక శిక్ష పడేలా కృషి చేయాలి.ఎన్ బి డబ్ల్యూ ఎగ్జిక్యూట్ కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలి.త్రీ లేయర్ పద్ధతి ద్వారా ఎన్ బి డబ్ల్యూ ఎగ్జిక్యూట్ చేయాలి మొదట కమీషనరేట్ పరిధిలోని, రెండు రాష్ట్ర పరిధిలో, మూడవ లేయర్ లో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన పెండింగ్ ఎన్ బి డబ్ల్యూ ను విభజించి,ఒక ప్రణాళిక ప్రకారం ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ చేయాలని సిపి సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. రోడ్డు సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో చైతన్యం కల్పించాలి. స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలి. ఈ చాలన్స్, రోడ్డు ప్రమాదలకు ప్రధాన కారణం అతి వేగం కావున స్పీడ్ గన్ తో అతివేగం తో ప్రయాణం చేసే వారికి జరిమానాలు విధించాలి అని సూచించారు.ఈ ఆన్లైన్ జూమ్ మీటింగ్ లో పెద్దపల్లి డిసిపి చేతన , మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ , అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏసీపీ ట్రాఫిక్ నరసింహులు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఎ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్, ఏ ఓ శ్రీనివాస్, సిసి అర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, ఇన్స్పెక్టర్ అజయ్ బాబు, కృష్ణ, శ్రీధర్,ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్,ఆర్ఐ లు దామోదర్, వామన మూర్తి, శ్రీనివాస్,సిసి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ ఎమ్ ల్ సి పోటీ



విజయనగరం జిల్లా కొత్తవలస మండలం (జనం రిపోర్టర్ ): టీచర్స్ ఎమ్ ల్ సి పోటీ కొత్తవలస మండలం లో అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి చెన్నుపాటి మంజుల గారు గా పోటీ చేస్తున్న శ్రీ పాకలపాటి రఘువర్మ గారిని ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించమని ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ బంకురు జోగినాయుడు, విజయనగరం ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీనివాసరావు, నియోజక వర్గ ఇన్చార్జి చీమలపాటి శర్మ గారు, శ్రీ కృష్ణంరాజుగారు, కే. సత్యనారాయణ మరియు శివాజీ గారు పాల్గొన్నారు.

# అల్లిగూడెం గ్రామంలోక మ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం



ఎటపాక(జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ శ్రీ అమిత్ బర్దర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఓ ఎస్ డి శ్రీ జగదీష్ అడహళ్లి ఐపీఎస్ మరియు చింతూరు ఏ ఎస్ పి శ్రీ పంకజ్ కుమార్ మీనా ఐపిఎస్ ఆధ్వర్యంలో చింతూరు మండలం, పేగ పంచాయతీ అల్లిగూడెం గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం లో భాగంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్, మెడికల్ క్యాంప్ మరియు ప్రజలతో భోజనం కార్యక్రమాలను ఈరోజు వైభవంగా జరపడం జరిగింది. పేగ పంచాయతీ నందుగల గ్రామాలలో గల ప్రజలు అనేక ఇబ్బందులకు లోనగుట, వారికి సరైన రవాణా సౌకర్యం లేకపోవుట, మెరుగైన వైద్య సదుపాయం సకాలంలో అందక చాలామంది అనారోగ్యం తో బాధపడుతున్నారని , సెల్ఫోన్ నెట్వర్క్ లేని ప్రాంతాలు మరియు ముఖ్య గ్రామాలకు అనుసంధానం లేకపోవడం వంటి అసౌకర్యాలతో మెరుగైన జీవన విధానంకు నోచుకోని కారణంగా పోలీస్ డిపార్ట్మెంట్ వారు, వారి కోసం అనేక సౌకర్యాల కల్పనలో భాగంగా కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ఈరోజు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది .ఈ మెడికల్ క్యాంపు నందు సుమారు 250 మంది వైద్య పరీక్షలు చేయించుకుని ,వైద్యం పొంది యున్నారు. అదేవిధంగా ఏడుగురాళ్లపల్లి, పేగ మధ్య రోడ్డు పునరుద్ధరణ, చింతూరు నుండి అల్లిగూడెం వరకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం నడుస్తున్నందున, ఈ బస్సు సౌకర్యాన్ని మల్లంపేట వరకు పొడిగించాలన్న కోరికను స్థానిక ప్రజలు కోరి ఉన్నారు. అందుకు ఏఎస్పీ సానుకూలంగా స్పందించి ,వారి కోరిక మేరకు త్వరలోనే ఆ రెండు కార్యక్రమాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినారు. అదేవిధంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్ నందు 20 టీమ్స్ పాల్గొని ఉన్నతమైన క్రీడా పటిమను ,స్ఫూర్తిని ప్రదర్శించి ,అల్లిగూడెం గ్రామానికి చెందిన టీమ్స్ గెలుపొంది, వారికి నిత్యం ఉపకరించే స్మార్ట్ వాచెస్, కప్పులను పొందిన్నారు. పోలీసు ఏర్పాటుచేసిన విందు నందు సుమారు 800 మంది విందు స్వీకరించినారు. పేగా పంచాయతీ సర్పంచ్ కార్యక్రమం లో మాట్లాడుతూ పోలీస్ మరియు వైద్యుల పరస్పర సహకారంతో ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరిగిందని కొనియాడినారు. సిఆర్పిఎఫ్ ఏఓపి క్యాంపు ఏర్పాటు చేయడం ద్వారా పేగా పంచాయతీ గ్రామాలలో శాంతిభద్రతలు నెలకొన్నాయని, చింతూరు పోలీసు ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కొనియాడినారు. ఈ కార్యక్రమం నందు చింతూరు ఏఎస్పీ శ్రీ పంకజ్ కుమార్ మీనా ఐపిఎస్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండ్ శ్రీ చేతన్ బిఆర్, సిఐ శ్రీ నాగేంద్రప్రసాద్ , చింతూరు పిఎస్ ఎస్ హెచ్ ఓ పి రమేష్, చింతూరు డి ఎం హెచ్ ఓ డా. పుల్లయ్య , చింతూరు పిహెచ్సి డాక్టర్. ఎం వి.కోటి రెడ్డి , ఏడుగురాళ్లపల్లి పీహెచ్సీసి డాక్టర్ ప్రసన్న , డా బాల నరసింహుడు , డా. గురుతేజ్ ,డా శ్రీకాంత్ రెడ్డి , డా రాజశేఖర్ రెడ్డి , డా. శశికళ , డా. జోష్ణ ,తదితరులు పాల్గొన్నారు

# సావిత్రి బాయి పూలే 2025

## ఉమెన్ లెజెండ్ అవార్డు ను కైవసం చేసుకున్న ధనలక్ష్మి శ్రీనివాస్



వరంగల్ (జనం రిపోర్టర్ ):గురుదక్షిణ స్వచ్ఛంద సంస్థ స్థాపించి అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను ప్రతేకంగా వరంగల్ హన్మకొండ ఖాజీపేట ట్రై సిటీస్ లో ప్రతీ రోజు నిత్యాన్నదానం




చేస్తూ ఎందరో అనాధ అబ్భాగ్యులు అవసరర్థులకు ఆహారం అందచేస్తూ ఎంతో ప్రజధారణ పొంది వందల మందికి మనసుల్లో నిలిచి మరింత సేవా కార్యక్రమాలు చేయాలని కొమ్మూరి శ్రీనివాస్ రావు ఈ కార్యక్రమం లో బిక్కి కృష్ణ సీనియర్ జర్నలిస్ట్,తెలంగాణ ఫిలిమ్ ఛాంబర్ రామకృష్ణ గౌడ్ డి సి పి రామదాస్ జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రాజ్ చేతుల మీదుగా సన్మానించి అవార్డు అందచేసినఅందచేస్తున్నందుకు శ్రీ కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ అవార్డు ద్వారా తనపై మరింత సమాజ బాధ్యత పెరింగిదని ధనలక్ష్మి తెలియచేసారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com